ప్రజాశక్తి

మంగళవారం 11 నవంబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పత్తి దిగుబడులపై మొంథా దెబ్బ

ఎకరాకు సగటున 5 క్వింటాళ్ల తగ్గుదల

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఈ ఏడాది పత్తి దిగుబడులు గణనీయంగా తగ్గనున్నాయి. ఇటీవల సంభవించిన మొథాన్ తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, గాలులకు పత్తిపైర్లు చాలా చోట్ల దెబ్బతిన్నాయి. పల్నాడు జిల్లాలో 2.26 లక్షల ఎకరాలు, గుంటూరు జిల్లాలో 60 వేల ఎకరాలలో ఈ ఏడాది పత్తి సాగు చేశారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది రెండు జిల్లాల్లో కలిపి 70 వేల ఎకరాల్లో తక్కువగానే పత్తి సాగు జరిగింది. ముంపునకు గురి అయిన ప్రాంతాల్లో మొక్కసగం వరకు ఆకులు, కాయలు రాలిపోయాయి. ఎగువ భాగంలో పూత, పిందె రాలిపోయింది. అంతేగాక పత్తి తీయడానికి సిద్ధంగా ఉన్న ప్రాంతాల్లో తడిసి ఎందుకు పనికిరాకుండాపోయింది. చాలా చోట్ల గుడ్డి పత్తి వచ్చి నాణ్యత దెబ్బతింది. తద్వారా జిల్లాలో పత్తి దిగుబడులు ఈ ఏడాది గణనీయంగా తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. ప్రధానంగా తుపాను తాకిడి ఎక్కువగా ఉన్న మండలాల్లో నష్టం ఎక్కువగా ఉంది. అయితే అధికారుల అంచనాల్లో ఈ వివరాలు ఏమీ నమోదు కాలేదు. కొన్ని చోట్ల కాయ,పిందే,. పూత తడిసి దిగుబడిని దెబ్బతీసింది. పెదనందిపాడు, కాకుమాను, పత్తిపాడు, వట్టిచెరకూరు, పెదకాకాని, చేబ్రోలు, తాడికొండ, అమరావతి, మేడికొండూరు, ఫిరంగిపురం, సత్తెనపల్లి, చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు, వినుకొండ, బొల్లాపల్లి, ఈపూరు, నూజెండ్ల, నరసరావుపేట, రొంపిచర్ల మండలాల్లో చేతికి అందివచ్చిన పంట దెబ్బతింది. ఆగస్టు నుంచి నవంబరు వరకు ప్రతి నెలలో అధిక వర్షాలు కురిశాయి. దీంతో పత్తిరైతుల ఈ ఏడాది అడుగడునా ఇబ్బంది పడ్డారు. అధిక వర్షాల వల్ల పత్తి దిగుబడి తక్కువగా ఉందని రైతులు వాపోతున్నారు. గత ఏడాది కన్నా ఈఏడాది కనీస మద్ధతు ధర రూ.8110 గా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్ణయించినా దిగుబడి తగ్గడం వల్ల రైతులు నష్టపోతున్నారు. అంతేగాక అధిక వర్షాల వల్ల తేమ శాఖ అధికంగా ఉండటం వల్ల సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో అధికారులు ఆంక్షలు అమలు చేస్తున్నారు. పత్తిలో తేమ శాతం 8 శాతం మించకపోతే రైతులకు పూర్తి స్థాయిలో కనీస మద్ధతు ధర వస్తుందని అధికారులు తెలిపారు. తేమ శాతం 8 నుంచి 12 శాతం వరకు ఉంటే కనీస మద్ధతు తక్కువ ధర వస్తుందని కొనుగోలు కేంద్రాల్లో ఆంక్షలు అమలు చేస్తున్నారు. గరిష్టంగా 12 శాతం కన్నా ఎక్కువ తేమశాతం అనుమతించబోమని చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో 15 నుంచి 18 శాతం వరకు తేమశాతం ఉన్నా అనుమతించాలని రైతులు కోరుతున్నారు. తాజాగా అధికారులు రూపొందించిన పంట కోత ప్రయోగాల్లో దిగుబడి ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వరకు వస్తుందని అంచనా వేశారు. అయితే గత ఏడాది ఎకరాకు 12 నుంచి 15 క్వింటాళ్ల వరకు వచ్చిందని ఈఏడాది అధిక వర్షాల వల్ల దిగుబడి తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గుంటూరు, పల్నాడు జిల్లాలో తుపాను వల్ల పంటలకు జరిగిన నష్టం అతి తక్కువగా చూపడం వల్ల రైతులకు పరిహారం కూడా నోచుకోవడం లేదు. గుంటూరు జిల్లాలో కేవలం 200 ఎకరాల్లోనే నష్టం జరిగినట్టు నమోదు చేశారు. పల్నాడు జిల్లాలో 800 ఎకరాల్లో నష్టం నమోదు అయింది. 33 శాతం కన్నా ఎక్కువ నష్టం ఉండాలని నిబంధనలు ఉన్నా కొన్ని చోట్ల మొక్కలుగా బాగా దెబ్బతిన్నా తుపాను తరువాత అవి కోలుకుంటాయన్న భావనలో అధికారులు నమోదు చేయలేదని రైతులు వాపోతున్నారు.

గుంటూరు రూరల్ మండలం అంకిరెడ్డిపాలెంలో ఇటీవల దిగుబడులను పరిశీలిస్తున్న అధికారులు

చెరువుల అభివృద్ధితో భూగర్భ జలాల పెంపు

- వర్షపు నీటిని సద్వినియోగం చేస్తాం
- వాటర్‌షెడ్ తొలిరోజు సదస్సులో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

వర్షం వల్ల వచ్చే నీటిని సద్వినియోగం చేసుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక ఓ హోటల్లో సోమవారం ఏర్పాటు చేసిన వాటర్ షెడ్ పథకంపై 3వ జాతీయ వర్కుషాపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. వాటర్‌షెడ్ పథకం అమలులో భాగంగా అమృత్ సరోవర్ కింద 21 ఎకరాల్లో అభివృద్ధి చేసిన చేసిన వెంగళాయపాలెంలో చెరువును మంగళవారం జాతికి అంకితం చేస్తామని చెప్పారు. ఈ చెరువును పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని కేవలం 15 రోజుల్లో పనులు పూర్తి చేయించామన్నారు. నీటి నిర్వహణపై దేశాభివృద్ధి ఆధారపడి ఉంటుందని, వర్షం వచ్చినప్పుడే ఆ నీటిని సేకరించి, నిల్వ చేయాలని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. వాటర్ షెడ్ అంటే చెక్‌డ్యామ్ కాదన్నారు. ఇది గ్రామీణ భారత పునర్నిర్మాణానికి బలమైన ఎకో ఫౌండేషన్‌గా చెప్పారు. వాటర్ షెడ్ పథకాల ద్వారా భూగర్భజలాలను పెంచడానికి ఉపయోగపడుతుందని, తద్వారా వ్యవసాయ, అనుబంధ రంగాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. పలు ప్రాంతాల్లో రెండో పంట కూడా వేసేందుకు అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ భూ సంస్కరణల విభాగం కార్యదర్శి మనోజ్ జోషి మాట్లాడుతూ దేశంలో నలుమూలలకు నీటి వసతులు కల్పనకు వాటర్ షెడ్ ద్వారా ప్రభుత్వం నిధులు సమకూరుస్తోందన్నారు. స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ నీటి వసతులను పునరుద్ధరణ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ జాయింట్ సెక్రెటరీ నితిన్ కడే, రాష్ట్ర పంచాయతీ రాజ్ సంచాలకులు మైలవరపు కృష్ణతేజ, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అదనపు కమిషనర్ సి.పి.రెడ్డి, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, గ్రామీణ అభివృద్ధి శాఖ వాటర్‌షెడ్ విభాగం సంచాలకులు వై.వి.కె.షణ్ముఖ కుమార్, వివిధ రాష్ట్రాలకు చెందిన అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

గుంటూరు చేరుకున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

గుంటూరులో మంగళవారం నిర్వహించబోతున్న వాటర్‌షెడ్ మహోత్సవ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యేందుకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సోమవారం రాత్రి గన్నవరం నుంచి గుంటూరు చేరుకున్నారు. మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆయనకు స్వాగతం పలికారు.

కాల్వలో పడి విద్యార్థిని మృతి

ప్రజాశక్తి-ఈపూరు

ప్రమాదవశాత్తు కాల్వలో పడి విద్యార్థిని మృతి చెందిన సంఘటన మండలంలోని ఇనిమెళ్ల గ్రామంలో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. భద్రుపాలెం గ్రామానికి చెందిన గండికోట సుబ్బారావు, మల్లేశ్వరి దంపతులకు ఇద్దరు కుమార్తెలు కాగా పెద్దకుమార్తె ఈపూరు జెడ్‌పి పాఠశాలలో, చిన్న కుమార్తె లక్ష్మీనరసమ్మ (12) ఇనిమెళ్ల జెడ్‌పి పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నారు. భద్రుపాలెం నుండి మూడు కిలోమీటర్ల దూరంలోని ఇనిమెళ్ల పాఠశాలకు లక్ష్మీనరసమ్మతోపాటు మరో ముగ్గురు విద్యార్థినులూ రోజు వెళ్తుంటారు. ఈ గ్రామం నుండి ఇనిమెళ్లకు రవాణా సదుపాయాలేమీ లేకపోవడంతో పాఠశాల నుండి వచ్చేటప్పుడు ఏవరో ఒకరి ద్విచక్ర వాహనాలను లిఫ్ట్ అడిగి

2లో

ప్రమాదం జరిగిన కాల్వలో గాలింపు.. మృతురాలు లక్ష్మీనరసమ్మ (ఇన్‌సెట్)

గల్లంతైన వారిలో ఒక వలస కార్మికుని మృతదేహం వెలికితీత

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

రాజధాని అమరావతి పరిధిలోని రాయపూడి లాంచీ రేవు వద్ద కష్ణా నదిలో గల్లంతైన ఇద్దరు వలస కార్మికుల్లో ఒకడైన నాగులపల్లి పవన్ గణేశ్వరరావు (22) మతదేహాన్ని సోమవారం వెలికి తీశారు. మరో వలస కార్మికుడు పమిడిమర్రి దినేష్ ఆచూకీ కోసం ఎన్‌ఆర్‌డిఎఫ్ బందాలు, గజ ఈతగాళ్లు గాలిస్తున్నారు. ఆదివారం సాయంత్రం పవన్ గణేశ్వరరావు, దినేష్ మరో ఇద్దరు కలిసి రాయపూడి లాంచీ రేవువద్ద కష్ణా నదిలో స్నానానికి వెళ్లారు. వీరిలో ఇద్దరు గల్లంతవగా, మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. అప్పటి నుండి వారికోసం గాలింపు చేపట్టగా సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎన్‌డిఆర్‌ఎఫ్ బందాలు గాలించాయి. అయినా ఆచూకీ తెలియలేదు. మధ్యాహ్నం గజ ఈతగాళ్లను పిలిపించారు. పీతా మల్లి అనే గజ ఈతగాడు, ఎన్‌డిఆర్‌ఎఫ్ బందాల సాయంతో గాలించి పవన్ గణేశ్వరరావు మతదేహాన్ని నదిలోంచి బయటికి తీసుకొచ్చాడు. మృతునిది తూర్పుగోదావరి జిల్లా ఉప్పాలగుప్త మండలం చల్లపల్లి గ్రామం కాగా, దినేష్‌ది ప్రకాశం జిల్లా గిద్దలూరు. వీరు రాజధాని ప్రాంతం శాఖమూరు వద్ద హ్యాపీ నెస్ట్ ప్రాజెక్ట్ నిర్మాణంలో పనులకు వచ్చారు.

ప్రముఖ అభ్యుదయ కవి, మాయమైపోతున్నడమ్మ మనిషన్నవాడు

గీత రచయిత అందెశ్రీకు ఘన నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రముఖ అభ్యుదయ కవి అందెశ్రీ మరణం తెలుగు సమాజానికి తీవ్రమైన లోటు అని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అన్నారు. సోమవారం విజ్ఞాన్ నిరులా కాలేజీలో లక్ష్మణరెడ్డి, కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీతలు, డాక్టర్ పాపినేని శివశంకర్, పెనుగొండ లక్ష్మీనారాయణ, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ తెలుగు ఆచార్యులు జి.కపాచారి, విజ్ఞాన్స్ నిరులా మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాధిక, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి జాషువా కల్చరల్ సెంటర్ వ్యవస్థాపకులు, ప్రజా గాయకులు పివి రమణ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందెశ్రీ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని, 'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు' అనే గేతంతో ప్రజలను ఆలోచింప చేశారన్నారు.

స్టడీ మెటీరియల్ అందచేస్తున్న ఎంఇఒ, ఉర్దూ డివై

ఉర్దూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ భాష అభివృద్ధికి, ఉర్దూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నదని గుంటూరు ఎంఇఒ అబ్దుల్ ఖుద్దూస్, ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి ఎండి ఖాసిం అన్నారు. సోమవారం గుంటూరు నగరంలోని చౌత్ర సెంటర్లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఉర్దూ మీడియం చదువుతున్న విద్యార్థినిలకు సెంటర్ ఫర్ మైనార్టీ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిపుణులైన ఉపాధ్యాయులచే తయారుచేసి, రాష్ట్ర ప్రభుత్వము ఉచితముగా అందించిన స్టడీ మెటీరియల్ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ భాషకు కల్పిస్తున్న సదుపాయాల్ని ఉపయోగించుకొని విద్యార్థులందరూ చక్కగా చదువుకోవాలని ఉర్దూకు మంచి భవిష్యత్తు ఉందని, గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వ ప్రకటించిన యుపిఎస్సి ఫలితాలలో ఉర్దూ మీడియం విద్యార్థులు ఐఎఎస్లుగా రాణించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జి.పద్మజ, సీనియర్ ఉపాధ్యాయులు అబ్దుల్ ఖయ్యూమ్ తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న చైర్మన్ కోటేశ్వరరావు

గ్రంథాలయ వారోత్సవాల ఘనంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థలలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తెలిపారు. గ్రంథాలయ పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం స్థానిక అరండల్పేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వారోత్సవాల ప్రాముఖ్యతను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని సిబ్బందికి సూచించారు. గ్రంథాలయాల అభివృద్ధిపై చర్చించారు. పౌర గ్రంథాలయ సంచాలకులు ఎ.కష్టమోహన్, ఉపసంచాలకులు పీర్ అహ్మద్, గ్రంథాలయ పరిషత్ సభ్యులు సోమశేఖరరావు, రామమూర్తి, పద్మజా, రూపాని తదితరులు పాల్గొన్నారు. అనంతరం చైర్మన్ కోటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.సుబ్బరత్నమ్మ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ పోస్టర్సను ఆవిష్కరించారు.

అంబటి వ్యాఖ్యలపై వైసిపిలో కలకలం

తిరుమల అన్నదానం రుచి,శుచిగా ఉందన్న రాంబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తిరుమలలో జరిగే నిత్యాన్నదానంలో భాగంగా భోజన పదార్థాలు అద్భుతంగా ఉన్నాయని మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన ప్రకటన వైసిపిలో కలకలం రేపింది. ఒక వైపు తిరుమలలో రోజువారి క్రతువుల నిర్వహణపై వైసిపి నాయకులు భూమన కరుణాకరరెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి వంటి నాయకులు కూటమి ప్రభుత్వంపైనా, టిడిపి చైర్మన్పైనా తీవ్ర విమర్శలు చేస్తున్న నేపథ్యంలో అంబటి వ్యాఖ్యలు ఆ పార్టీ నాయకులను ఇరకాటంలోకి నెట్టాయి. అంబటి రాంబాబు రెండు రోజుల క్రితం తిరుమలలోని తరిగొండ వెంగమాంబ నిత్యాన్నదనంలో భోజనం చేసిన అక్కడి రుచి, శుచి బాగున్నాయని కితాబు ఇచ్చారు. గతంలో కంటే, భోజనం అద్భుతంగా ఉందన్నారు. రుచికరంగానే కాదు, చాలా శుభ్రంగా ఉందని ప్రశంసించారు. ఇలాంటి భోజనం ప్రపంచంలో ఎక్కడా దొరకదన్నారు. తిరుమలలో భోజనశాలలో ఇంత అద్భుతంగా ఎలా చేస్తున్నారో అంటూ, ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మీడియా ముందు ప్రశంసించడమే కాకుండా ఆయన సొంత యూట్యూబ్ ఛానల్లో కూడా వీడియో పెట్టారు. తిరుమల వెళ్లిన వారందరూ ఖచ్చితంగా నిత్యాన్నదన సత్రంలో భోజనం రుచి చూడాలన్నారు. ఈ విషయంపై వైసిపి నాయకులను ఇరకాటంలో పడేశాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నెయ్యి సరఫరా, తిరుమల లడ్డూ విషయంలో విచారణ చేయిస్తున్న అంశంపై పలు మార్లు ఘాటుగా విమర్శలు చేసిన అంబటి ఒక్కసారిగా ప్రభుత్వాన్ని, టిడిపి పాలక మండలిని ప్రశంసించడం వైసిపి నాయకులను ఆశ్చర్యానికి గురి చేసింది. గత ప్రభుత్వంలో తిరుమల అన్న ప్రసాదం బాగాలేదని తాను చెప్పలేదని ఇప్పుడు బాగుందని మాత్రమే చెప్పానని పార్టీ నాయకులకు వివరణ ఇచ్చారని తెలిసింది. అన్నప్రసాదం బాగున్నప్పుడు బాగుందని చెబితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. మద్యం కుంభకోణంలో పలువురు వైసిపి నేతల అరెస్టు నేపథ్యంలో 2019 నుంచి 2024లో సత్తెనపల్లి నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ వ్యవహారంపై అంబటి పై కేసు నమోదు కానుందని ప్రచారం జరుగుతోంది. పలు మార్లు తనను అరెస్టు చేయడానికి పోలీసు అధికారులు, మంత్రి లోకేష్ ప్రయత్నిస్తున్నారని తాను జైలుకు వెళ్లడానికి సిద్ధమేనని పలుమార్లు ఆయన వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో కూటమి నాయకుల దాడిని, దృష్టిని మళ్లించేందుకు అంబటి అన్నదానంపై వ్యాఖ్యలు చేసి ఉంటారని కొంత మంది సీనియర్ నేతలు విశ్లేషిస్తున్నారు. ఇప్పటికే కొంత ంది వైసిపి నాయకులు టిడిపితో అంతర్గతంగా అవగాహనకు వచ్చి మౌనం దాల్చారన్న విమర్శలు ఉన్నాయి. అంబటి కూడా టిడిపి కూటమి నేతల విమర్శల దాడి నుంచి తప్పించుకునేందుకు ఈ ఎత్తుగడ వేసి ఉంటారని తెలిసింది.

కాల్వలో పడి విద్యార్థిని మృతి

(మొదటి పేజీ తరువాయి)

వస్తుంటారు. ఈ క్రమంలో సోమవారం పాఠశాల ముగిసిన అనంతరం రోజు మాదిరిగానే ఇంటికి వెళ్లేందుకు విద్యార్థినులు పాఠశాల సమీపంలోని ఇనిమెళ్ల-బొమ్మరాజుపల్లి ప్రధాన రహదారిలోని ఇనిమెళ్ల మేజర్పై ఉన్న బ్రిడ్జి సైడ్ గోడలపై కూర్చున్నారు. కొద్దిసేపటికి నీటి కోసమని కాల్వ వద్దకు వెళ్లిన లక్ష్మీనరసమ్మ ప్రమాదవశాత్తు జారీ కాల్వలో పడిపోవడంతో అక్కడే ఉన్న విద్యార్థినులు పెద్దగా కేకలు వేశారు. దీంతో గ్రామస్తులు పరుగున అక్కడికి వచ్చి కాల్వలోకి దిగి గాలింపు చేపట్టారు. గంటలన్నర వెదికిన అనంతరం మృతదేహాన్ని బయటకు తీశారు. ఘటనా స్థలిని ఎస్ఐ ఉమామహేశ్వరరావు పరిశీలించారు. విద్యార్థిని మృతిని తట్టుకోలేని తల్లిదండ్రులు, సోదరి కన్నీరుమున్నీరుగా విలపిస్తుండగా గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో అటల్ ఎఫ్.డి.పి ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామ పరిధిలో గల తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఆరు రోజులపాటు జరగనున్న ఏఐసిటిఈ స్పాన్స్ ర్డ్ ఆఫ్ లైన్ అటల్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం సోమవారం ప్రారంభమైంది. అడ్వాన్సింగ్ ఏఐ అనే అంశంపై ఇసిఇ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమం ఈ నెల 15 వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలలకు చెందిన 60 మందికి పైగా అధ్యాపకులు పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు అధ్యాపకుల చేతిలో ఉంటుందని ఈ నేపథ్యంలో అధ్యాపకులను మరింత చైతన్య వంతులను చేయడంలో భాగంగా కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఎఫ్ డి పి లో పాల్గొన్న అధ్యాపకులు పరిజ్ఞానం పెంపొందించుకోవాలని మంచి ప్రయోజనాలకు ఏఐ ఉపయోగించాలన్నారు. కళాశాల సెక్రటరీ రావెల సత్యనారాయణ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా కళాశాలను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా తీర్చిదిద్దడానికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విఐటి ఏపి ప్రొఫెసర్ డాక్టర్ సన్నీ దయాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసీఈ యువగాధిపతి డాక్టర్ టి జగదీష్ ఎఫ్ డిపి కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ పవన్ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో ఏ ఐ ప్రాధాన్యత, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు.

కాపు కార్పొరేషన్ డైరెక్టర్గా విన్నకోట శ్రీనివాసరావు

ప్రజాశక్తి మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా తెలుగుదేశం పార్టీ నాయకులు విన్నకోట శ్రీనివాసరావు ను నియమించారు. సోమవారం సాయంత్రం విడుదలైన నామినేటెడ్ పదవుల జాబితాలో విన్నకోట శ్రీనివాసరావుకు పేరును ఖరారు చేస్తూ, ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా విన్నకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పదవిని కేటాయించిన రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కాపు సామాజిక వర్గం అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రజాశక్తి తెనాలి

వివిధ కార్పొరేషన్లలో డైరెక్టర్లుగా ఇరువురు జనసేన నాయకులకు అవకాశం లభించింది. రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ చొరవతో రాష్ట్ర కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పసుపులేటి మురళీకృష్ణ, రాష్ట్ర చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్గా బండారు రవికాంత్ నియమితులయ్యారు. తమ నియామకాలకు కృషి చేసిన మంత్రి మనోహర్కు వారు కృతజ్ఞతలు తెలిపారు. డైరెక్టర్లుగా నియమితులైన ఇరువురిని పలువురు పార్టీ నాయకులు అభినందించారు.

72 మంది సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 72 మందికి రూ. 71 లక్షల చెక్కులను ఎమ్మెల్యే గళ్ళా మాధవి సోమవారం అందించారు. స్థానిక శ్రీనివాస రావుతోటలోని తన కార్యాలయంలో చెక్కులను సంబంధిత బాధితులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ కేవలం గత ఒకటిన్నర సంవత్సర కాలంలోనే పశ్చిమ నియోజకవర్గంలోని 337 మందికి రూ.4 కోట్లు 63 లక్షల రూపాయల సహాయ నిధి చెక్కులను అందజేశామన్నారు. కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు, పలువురు టిడిపి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బ్రైట్ హారిజాన్ శిక్షణతో 9 మందికి మెడికల్ సీట్లు

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు నాణ్యమైన వైద్యవిద్యా అవకాశాలు అందించాలనే లక్ష్యంతో బ్రైట్ హారిజాన్ ఫౌండేషన్ ద్వారా అందించిన నీట్ కోచింగ్ ఫలితంగా 9 మంది మెడికల్ సీట్లు సాధించారని ఫౌండేషన్ చైర్మన్ ఎంఎస్ మొహిద్దీన్ తెలిపారు. సోమవారం ఆయా విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మొహిద్దీన్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం మొత్తం 17 మంది విద్యార్థినులకు తక్కువ ఫీజులతో శిక్షణ అందించగా, వారిలో 9 మంది సీట్లు సాధించారన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ షేక్ నాగూర్ భాష హాజరై, బ్రైట్ హారిజాన్ ఫౌండేషన్ చేపడుతున్న విద్యాసేవా కార్యక్రమాలను ప్రశంసించారు.సీట్లు సాధించిన విద్యార్థులకు ఫౌండేషన్ తరఫున లిటాన్ స్టెతస్కోప్లు బహుకరించారు. భవిష్యత్లో మరిన్ని విజయాలు సాధించారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలివేణి, గురువారెడ్డి, అమరలింగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, ఫౌండేషన్ డైరెక్టర్ షేక్.అన్వర్బాబు, షేక్.మస్తాన్వలి, సయ్యద్ఛాంద్భాషా, అబిద్భాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న మొహిద్దీన్, డాక్టర్ నాగూర్భాషా తదితరులు

ఎపిఎన్జిఒ నగర నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

ఎపిఎన్జిఒ గుంటూరు నగర ఎన్నికలు సోమవారం స్థానిక ఎన్జీవో కల్యాణ మండపంలో నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగర అధ్యక్షుడిగా ఎస్.పి.ఎస్ సూరి(వైద్య, ఆరోగ్య శాఖ) కార్యదర్శిగా సిహెచ్ కళ్యాణ్ కుమార్(వాణిజ్య పన్నుల శాఖ), కోశాధికారిగా కోటేశ్వరరావు (జి.జి.హెచ్), అసోసియేట్ అధ్యక్షులుగా డాక్టర్ వి.విజేత, ఉపాధ్యక్షులుగా కె.చిన్నారావు, బి.సాంబశివరావు, ఎస్. రామకృష్ణారావు, పి.వి భావనారాయణ, మహిళా ఉపాధ్యక్షురాలుగా బి.విజయలక్ష్మి, కార్యనిర్వా హక కార్యదర్శిగా ఎన్. రామకృష్ణారావు, సంయుక్త కార్యదర్శిగా ఎం.శ్రీనివాసరావు, డి.వి మురళీకృష్ణ, బి. దుర్గారావు జి.పాండు రంగారావు, బి అంకమ్మ రావు, మహిళా సంయుక్త కార్యదర్శిగా పి సునీత, డి.ఇ.సి మెంబర్లుగా ఎం. శ్రీనివాసరావు టీవీ శ్రీనివాస రావు, ఎం.రత్న కుమారి పి.వి నారాయణమ్మ, ఎం.నాగ పావని ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షులు డి.డి నాయక్, సహాయ ఎన్నికల అధికారిగా అమరావతి యూనిట్ అధ్యక్షులు అశోక్ కుమార్లు వ్యవహరించారు. నామినేషన్ కార్యక్రమానికి ముందుగా ఉద్యోగులతో భారీ ర్యాలీ నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి శ్యాంసుందర్శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగూరు షరీఫ్ పూల మాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. నూతన కార్యవర్గంతో డి.డి నాయక్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీధర్ రెడ్డి, కృష్ణ కిషోర్, సయ్యద్ జానీబాషా, వెంకటరెడ్డి, విజయ్, హనుమంతరావు, మణిరావు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గంతో జిల్లా నాయకులు

ప్రజాస్వామ్యం గెలిచిన రోజు : ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలో సోమవారం ఎంపిపి తుల్లిమిల్లి శ్రీనివాసరావుపై ఎంపిటీసీలు అవిశ్వాస తీర్మానం ఏర్పాటు చేసి గెలుపొందడం ప్రజాస్వామ్యానికి మంచి రోజులని పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మొత్తం 21 మంది సభ్యులుండగా 14 మంది అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారని దీనిలో తెలుగుదేశంతో పాటు వైకాపా ఎంపీటీసీలు కూడా ఉన్నారని తెలిపారు. ఎంపీపీ ఏకపక్ష నిర్ణయ ధోరణులు చూడలేకే సొంత పార్టీ సభ్యులు సైతం తీర్మానంలో పాల్గొన్నారన్నారు. గత ఎమ్మెల్యే అండతో వైయస్సార్ జలకళ పథకానికి తూట్లు పొడిచారని తమకు సంబంధించిన కంపెనీని రంగంలోకి తెచ్చి బోర్లు వేయాలంటే రైతుల వద్ద రూ.10 నుంచి 20వేలు వసూలు చేశారన్నారు. నాసిరకం పనులు చేసి బోర్లను తక్కువ లోతులో వేశారన్నారు. సాక్ష్యాధారాలతో ఎంపీపీ అవినీతి బయటపడటంతో పోలీసులు అరెస్టు చేశారు అన్నారు. బీసీలను దళితులను గౌరవించే విషయంలో ఒకరు చెబితే వినే పరిస్థితిలో తెలుగుదేశం పార్టీ లేదన్నారు. త్వరలో వచ్చే స్థానిక సంస్థలలో కూటమి ప్రభుత్వం సత్తా చాటుతుందని ఇది ప్రజల ప్రభుత్వమని ఆయన గుర్తు చేశారు. మండల టిడిపి అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ, తరాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు మోసిన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

ప్రథమ చికిత్స అందిస్తున్న 108 సిబ్బంది

తెనాలి విజయవాడ రహదారిపై మోరంపూడి గ్రామ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదం జరిగింది. సంఘటనలో అమృతలూరు గ్రామానికి చెందిన మూగ, చెవిటి యువతీ జాలంతక శిరీష కుడి కాలు తొడ భాగం విరిగి ఎముక బయటకు వచ్చింది. బేతపూడి గ్రామానికి చెందిన కర్నాటి వెంకట్రావుకు కుడికాలికి తీవ్ర గాయమైంది. సేకరించిన వివరాల ప్రకారం శిరీష తన భర్తతో ద్విచక్ర వాహనంలో తెనాలి నుంచి విజయవాడ వైపు వెళుతుండగా వెంకటరావు కూడా తన ద్విచక్ర వాహనంపై విజయవాడ వైపునే వెళుతున్నారు. అయితే తెనాలి వైపు నుండి ఎదురుగా వస్తున్న కారు టైరు పగిలి కుడివైపు వచ్చి వారి వాహనాలను గుద్దింది. శిరీష భర్తకు ఎటువంటి గాయం కాలేదు. గాయాల పాలన ఇరువురిని దుగ్గిరాల 108 వాహన సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించి తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

అదుపు తప్పి కారు బోల్తా ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-దాచేపల్లి

అతివేగంతో కారు అదుపు తప్పి ముగ్గురుకి గాయాలైన సంఘటన మండలంలోని శ్రీనగర్ వద్ద సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చైన్నై నుండి హైదరాబాదు వెళుతున్న కారు శ్రీనగర్ వద్ద అదుపు తప్పి కారు బోల్తా పడి పల్టీలు కొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయలవడంతో స్థానికుల సహాయంతో గురజాల ప్రభుత్వాసుపత్రికి తర లించి ప్రథమ చికిత్స అనంతరం క్షతగాత్రుల బంధువులు మిర్యాలగూడా హైదరాబాదు ఆసుపత్రులకు తరలించారు. ఇరువురికి కాళ్ళు చేతులు విరిగినట్లు కారు అతి వేగమే కారణమని, ఘటనపై విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఫోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - చేబ్రోలు

ఫోక్సో చట్టంపై ప్రతీఒక్కరు మరింతగా అవగాహన పెంచుకోవాలని, మానసిక వైద్యులు నాగకోటేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. సోమవారం చేబ్రోలు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఫోక్సో చట్టంపై పిల్లకు నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు స్థానిక మండల కేంద్రమైన చేబ్రోలు గ్రామంలోని జూనియర్ కళాశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ చట్టం ప్రకారం ఎవరైనా పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠినమైన శిక్షలు ఉంటాయని వివరించారు. 18 సంవత్సరాలలోపు వయసు ఉన్న పిల్లలపై వేధింపులకు పాల్పడకుండా, నిరోధించడానికి, ఈ చట్టం ఉపయోగ పడుతుందని వివరించారు. గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్ వంటి విషయాలపై అవగాహన కల్పించారు. కాలేజీ ప్రిన్సిపాల్ సుచిత్ర, పోలీస్ శాఖ నుండి శ్రీనివాసరావు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యాధికారి దుర్గప్రసాద్, ఐసిడిఎస్ సూపర్ వైజర్, హైస్కూల్ ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు స్టూడెంట్స్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

కాలువలో యువకుడు గల్లంతు

ప్రజాశక్తి - మంగళగిరి

గల్లంతైన యేసు

మంగళగిరి పట్టణంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి కాలనీ సమీపంలో ఉన్న గుంటూరు ఛానల్ స్నానానికి దిగిన ఓ యువకుడు సోమవారం గల్లంతయ్యాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతయిన వ్యక్తి తాడేపల్లికి చెందిన డేరంగుల యేసుగా పోలీసులు గుర్తించారు. వయసు 22 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. భవానీ మాల వేసుకుని ఉన్న తాడేపల్లికి చెందిన డి.యేసు, శేషయ్యను మధ్యాహ్నం రెండు గంటలకు కలిసి గుంటూరు ఛానల్‌లో లక్ష్మీనరసింహస్వామి కాలనీ సమీపంలో స్నానం చేసేందుకు దిగారు. మునిగిపోతున్న యేసును కాపాడేందుకు శేషయ్య ప్రయత్నించాడు. ఫలితం లేకపోయింది.

ప్రైవేటీకరణను వ్యతిరేకించండి

ప్రజాశక్తి - తుళ్లూరు

సంతకాల సేకరణలో వైసిపి నాయకులు

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కోరుతూ వైసిపి నాయకులు తుళ్లూరులో సోమవారం సంతకాల సేకరణ జరిపారు. ఈ సందర్భంగా వైసిపి గ్రామ మాజీ అధ్యక్షులు ఆలోకం సురేశ్ మాట్లాడుతూ పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని, వైద్య విద్యను అందించాలన్న సంకల్పంతో జగన్ మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కృషి చేస్తే అధికార టిడిపి కూటమి అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12 న తలపెట్టిన నిరసన ర్యాలీ విజయవంతంకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. వైసిపి నాయకులు నేలపాటి నాగేంద్రం, కంతేటి అశోక్, కిరణ్ దాస్, వి.శ్యామ్, ఎన్ వినీత్, ఎన్ పరమేశ్, ఈదులమూడి దాసు పాల్గొన్నారు.

'రేపేంది' నాటికకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి - తెనాలి

ఉపాధ్యాయుల రాష్ట్రస్థాయి నాటిక పోటీలలో తెనాలి ఉపాధ్యాయులు ప్రదర్శించిన 'రేపేంది' నాటిక ప్రథమ స్థానాన్ని పొందింది. పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించిన పోటీలలో తెనాలి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వారు ప్రదర్శించిన రేపేంది నాటిక చదువు లేకపోతే ఎదురయ్యే అనర్థాలు, భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్న వైనం నాటిక ఇతివృత్తంగా సాగింది. దివాకర్‌బాబు రచనకు, ఎన్సీఆర్ఎం హైస్కూల్ చిత్రలేఖనం ఉపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్ దర్శకత్వం వహించారు. ఆయన నాటికలో ఎమ్మెల్యే పాత్ర పోషించారు. అదే పాఠశాలకు చెందినఉపాధ్యాయులు శ్రీనివాసరావు చైర్మన్గా, ఎమ్మెల్యే అసిస్టెంట్‌గా వెలగాసుభాష్ చంద్రబోస్, టిఎస్ఆర్ఎం హైస్కూల్ నుంచి ప్రధానోపాధ్యాయులుగా సోమ రౌతు శ్రీనివాసరావు, ఎమ్మెల్యే తనయుడిగా ఎన్ఎస్ఎస్ఎం హైస్కూల్ విద్యార్థి తన్నీరు విష్ణువర్ధన్ నటించారు. ప్రథమ బహుమతి పొందిన 'రేపేంది' నాటిక బృందాన్ని నిర్వాహకులు, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

పెట్రోల్ బంకు ప్రారంభం

ప్రజాశక్తి - మేడికొండూరు

పెట్రోలు బంకును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మండలంలోని పేరేచర్ల జంక్షన్ నుండి గ్రామంలోనికి వెళ్లే రహదారిలో నూతనంగా పెట్రోల్ బంకు ఇండియన్ ఆయిల్ శ్రీ లక్ష్మి శ్రీనివాస ఫీలింగ్ స్టేషన్ సోమవారం ప్రారంభ మైంది. ముఖ్యఅతిథిగా తాడి కొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్‌కుమార్ ప్రారంభించారు. నల్లమోతు చంద్రకాంత్, కాకుమాను రఘురామ్ నూతనంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు పాములపాటి శివన్నారాయణ, ఎన్.శ్రీనివాసరావు, పాముల పాడు శ్రీనివాసరావు, పి.నరసింహారావు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడ
ఎం.ఏ. నెం. 119/2025 in
యఫ్.ఏ.నెం. 198/2019
(సి.సి.నెం. 63/2018 జిల్లా వినియోగదారుల ఫోరమ్, గుంటూరుపై)

బిట్వీన్
ఏ.పి. రాజీవ్ స్వగృహ (రాజీవ్ గృహకల్ప, ఫేజ్-2) కార్పొరేషన్ లిమిటెడ్ తరుపున మేనేజింగ్ డైరెక్టర్ ...పిటీషనర్
వర్సెస్
నిదుముక్కల ప్రసాదరావు మరియు మరొకరు ...ప్రతివాదులు

నోటీసు

To, ప్రతివాది:
నిదుముక్కల ప్రసాదరావు, S/o. నాయిబ్రాహ్మిన్, రిటైర్డ్ క్లర్క్, వయస్సు 71సం॥లు, నివాసం: హెచ్ నెం. 60-9-728, పోతూరి వారి వీధి, పాత గుంటూరు,గుంటూరు-522001
(రాష్ట్ర కమీషన్ MAIA/1044/2025 ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఈనోటీసుమీకు జారీచేయబడినది)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పై తెలిపిన పిటీషన్ గారు అయిన ఏ.పి. రాజీవ్ స్వగృహ (రాజీవ్ గృహకల్ప, ఫేజ్-2) కార్పొరేషన్ లిమిటెడ్ వారు చెక్ పిటీషన్ M.A.119/ 2025ను F.A.198/2019రు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడలో దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో మీహాజరు కొరకు **తేది. 28-11-2025** వాయిదా అయివున్నది. కావున పైతెలిపిన **ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, అశోక్ నగర్, విజయవాడ** నందు **తేది. 28-11-2025 ఉ॥గం॥10.30ని॥**లకు మీరు స్వయంగా గానీ లేదా మీతరుపున న్యాయవాది గారి ద్వారాగాని హాజరై మీయొక్క అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేనియెడల పైపిటీషన్ మీ పరోక్షమందు తీర్మాణించెదరని తెలియజేయడమైనది.

MANNE HARI BABU, Advocate
27-6-84, 2nd Floor, Sri Krishna Estate,
Prakasam Road, Governorpet, Vijayawada.
Andhra Pradesh. **Cell: 94404 82681**

నోటీసు
మహారాజశ్రీ తెనాలి 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.ఎ.నెం.131/2023 ఇన్ ఇ.పి.నెం.81/2023 ఇన్ ఒ.యస్.నెం.64/2017

బిట్వీన్:
ఆత్మకూరు వెంకట సుబ్బా రావు (డైడ్) వగైరాలు ....పిటీషనర్లు/డి. హెచ్. ఆర్స్
మరియు
చాట్రగడ్డ వెంకట రమణ....రెస్పాండెంటు/జె.డి.ఆర్.టు,

చాట్రగడ్డ వెంకట రమణ, తండ్రి.నాంచారయ్య, నివాసం.డోర్ నెం.8019-58,జనతా హొటల్ పైన,రైల్వే స్టేషన్ ఎదురు,తెనాలి,గుంటూరు జిల్లా.

పై నెంబరు ఇ.పి.లోని ఇ.ఎ.లో రెస్పాండెంటు/జె.డి.ఆర్. అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది.11-11-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో సదరు ఇ.పి.మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది.11-11-2025

పరిశా రవీంద్ర బాబు,
3 & 4 **వ డి.హెచ్.ఆర్స్ తరపు అడ్వకేట్,**
తెనాలి, గుంటూరు జిల్లా.

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో :: ఒంగోలు
OS.No : 241/2016

దాడి భవానీ ......వాది
మరియు
తిరుమల కోటేశ్వరమ్మ మరియు ఇతరులు ...... ప్రతివాదులు

To,
తిరుమల కోటేశ్వరమ్మ
W/o. వెంకటేశ్వర రావు, D.No. 9-24,
పందిళ్ళపల్లి, వేటపాలెం (V&M) ప్రకాశం జిల్లా

పై దావా లో మీరు 1వ ప్రతి వాది అయివున్నారు. వాది మీ పై బాగాపంపణీల కొరకు దావా ఫైల్ చేసి ఉన్నారు దావా నోటీసులు మీకు ఎన్ని సార్లు పంపిననూ మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నారు. కావున ఈ పేపరు ప్రకటన ద్వారా కోర్టు వారు మీకు నోటీసు జారీ చేయమని ఆర్డర్ వేసినారు.మీరు తేది :21-11-2025న ఉదయం గం 10.30 నిమిషాలకు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేనియెడల మీ పరోక్షమునందు దావా తీర్మానించబడునని తెలియపరచడమైనది

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

తేది : 10-11-2025
ఒంగోలు
వాయిదా తేది: 21-11-2025 ఇట్లు

నాగిశెట్టి మోహన్ దాస్,
దగ్గుబాటి శ్రీనివాస రావు,
అడ్వకేట్స్, ఒంగోలు, ప్రకాశం జిల్లా

శ్రీ త్రికోటేశ్వరస్వామివారి దేవస్థానం, కోటప్పకొండ క్షేత్రము
నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా. సెల్ నెం. **9491000863**

తక్కువ కొటేషన్ ప్రకటన

పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, కోటప్పకొండ క్షేత్రములో వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి దేవస్థానము నందు సోలార్ ప్లాంట్ ఇన్స్టాలేషన్ చేయుటకు గాను ది. 22-11-2025 శనివారం ఉదయం 11-00 గం.ల లోపు ఎగువ సన్నిధి దేవస్థాన కార్యాలయము నందు తక్కువ కొటేషన్లు సమర్పించవలసినదిగా కోరడమైనది.

ఇతర వివరములకు మరియు షరతులకు దేవస్థానము కార్యాలయము పనివేళలలో సంప్రదించగలరు.

కోటప్పకొండ క్షేత్రము	**వ్యవస్థాపక ధర్మకర్త**	**సహాయ కమీషనరు మరియు**
ది 10-11-2025		**కార్యనిర్వహణాధికారి**

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIZIANAGARAM
S. O. P. 09/2025

Between:
Balaga @ Kancharana Ramya @ Manorama W/o late Balaga Kasi Viswanadh, Hindu, aged about 36 years, housewife, residing at D. No. 18-8-1-9, Kotlamadappa Veedhi, Vizianagaram town and Dist, Phone: No.9494821015. ......Petitioner
And:
1. Balaga Jagannadharao S/o late Bairagi, Hindu, aged about 71 years, cultivation, residing at Main Street, Umilada village, Dokikammanapeta, Santhabommali Mandal, Srikakulam dist.
2. Balaga Kalavathi W/o Jagannadharao, Hindu, aged about 64 years, housewife, do.
3. The Branch Manager, Karur Vysya Bank Ltd, Fort Branch, Door No.17-10-05, Ground Floor, Ketala Dwelling, Ayodhya Road, Opp. TTD Kalyan Mandapam, Vizianagaram Town. ....Respondents

PUBLIC LEGAL NOTICE

Please take notice that the petitioner filed the above SOP against the respondents and the matter posted to 10-11-2025 for appearance of the respondents, that the husband of the petitioner died on 28-02-2025 during his life time he took FDR Bonds before Karur Vysya Bank Ltd, Fort Branch, Vizianagaram on his name by way of 3 fixed deposits in the said FDR amount the husband of the petitioner intentionally entered the father name for nominee who is 1st respondent herein and the said fact does not known the petitioner vide Advice No. N865222 for an amount of Rs. 5,00,000/- on 05.07.2024 in his favour by mentioning the nominee of his father Balaga Jagannahdam i.e. 1st respondent, another term deposit vide advice No. N865223 for an amount of Rs. 5,00,000/- on 05.07.2024 in his favour by mentioning the nominee of his father Balaga Jagannahdam i.e. 1st respondent and another Term Advice No. N865224 for an amount of Rs. 7,00,000/- on 05.07.2024 in his favour by mentioning the nominee of his father Balaga Jagannahdam i.e. 1st respondent herein, in all the deposited amount of Rs. 17,00,000/- in the 3rd respondent bank i.e. Karur Vysya Bank, Vizianagaram and the above matter is stands posted to **10-11-2025** for appearance of the respondents here above and if anybody is having any objection / objections they are hereby directed to appear in person or through counsel on the above Honorable Senior Civil Judge Court Vizianagaram on the above said date at **10-30 AM** failing which the matter will be decided in your absence on merits and by order of the Honourable Court.

A. HARISH,
R. RAMAKRISHNA,
Advocates
Opposite Old Dist Court,
Vizianagaram
Ph. 9490682844.



పత్తి కొనుగోలులో నిబంధనలను సడలించాలని వినతి

ప్రజాశక్తి - పెదకూరపాడు

నిబంధనలను సడలించి పత్తిని కొనుగోలు చేయాలని రైతుసంఘం, పెదకూరపాడు అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ఆర్ఐ ఎన్.వంశీకృష్ణ వినతిపత్రాన్ని సోమవారం అందించారు. చాప్టర్-2 ప్రకారం రైతు వద్ద ఉన్న పత్తిలో తేమశాతం 12 శాతం నుండి 20 శాతం వరకు పెంచాలన్నారు. రైతులు రాష్ట్రంలో పత్తిని ఎక్కడైనా అమ్ముకోవచ్చును అనే పాత నిబంధనను కొనసాగించాలని, సాధ్యం కాని పక్షంలో కనీసం ఉమ్మడి జిల్లా వరకైనా అనుమతి మంజూరు చేయాలని కోరారు. కపాస్ కిసాన్ యాప్‌ను రద్దు చేసి వ్యవసాయ శాఖ ద్వారా పత్తి అమ్మకాలకు అనుమతి పత్రాలివ్వాలని, సిసిఐ కొనుగోలు కేంద్రాలను పెంచాలని, పెదకూరపాడులోనూ కేంద్రాన్ని పెట్టాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చినవారిలో ఆయా సంఘాల ప్రతినిధులు డి.శేషారావు, ఎం.మస్తాన్‌రావు, జె.రఘుపతిరావు, బి.శ్రీనివాసరావు, ఎం.సురేష్, బిలాల్ పాల్గొన్నారు.



కలెక్టర్ గ్రీవెన్స్‌కు 132 అర్జీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) వేదికలో అందిన అర్జీలను సత్వరం పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా ఆదేశించారు. నరసరావుపేటలోని కలెక్టరేట్లో సోమవారవం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ప్రజల నుండి 132 అర్జీలను కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి మురళి స్వీకరించారు. ఇదిలా ఉండగా చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి విద్యార్థులతో కలిసి కలెక్టర్, జెసి, డిఆర్ఒ పూలమాలలేసి నివాళు లర్పించారు.

అన్న క్యాంటీన్ ప్రారంభం : ప్రతి సోమవారం పిజిఆర్ఎస్‌కు వచ్చే ప్రజల కోసమని కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు.

ఎంఎస్ఎమ్ఇ బోర్డు డైరెక్టర్‌గా రాపర్ల జగ్గారావు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఎ.ముప్పాళ్ల గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు రాపర్ల జగ్గారావును ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఇ అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. రెండు దశాబ్ధాలుగా టిడిపిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న ఆయన నియామకంపై టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

గుండ్లపల్లిలో 50 ఎకరాల్లో ఎంఎస్ఎంఇ పార్కు

నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నకరికల్లు మండలం, గుండ్లపల్లి గ్రామంలో ఏర్పాటయ్యే ఎంఎస్ఎంఈ (మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్) ఇండస్ట్రియల్ పార్కును సిఎం చంద్రబాబు మంగళవారం వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. దీనిద్వారా పరిశ్రమలకు మౌలిక సదుపాయాలు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని అధికారులు చెబుతున్నారు. 'విజన్ 2047' కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక్కొక్క ఎంఎస్ఎంఇ పార్కు ఏర్పాటు ప్రణాళికలో భాగంగా దీన్ని ఏర్పాటు చేశారు.

నరసరావుపేట నుండి 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ పార్కును సుమారు 50 ఎకరాల్లో, ఏపీఐఐసీ (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) పరిధిలో రూ.35 కోట్లతో ఈ పార్కును నిర్మిస్తున్నారు. ఇందులో 5-10 ఎకరాల వరకు వివిధ సైజుల ప్లాట్లు అందుబాటులోకి వస్తాయి. రోడ్లు, విద్యుత్ సరఫరా, నీటి వ్యవస్థ, డ్రెయినేజీ, పర్యావరణ హితమైన గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంటాయి. స్థానిక రైతులు, ఎంటర్‌ప్రెన్యూర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పించేందుకు భూమి కేటాయింపు, సబ్సిడీలు ఉచిత ఉద్యామ్ రిజిస్ట్రేషన్ సౌకర్యాలు అందిస్తున్నారు. పార్కు ప్రారంభంతో ప్రత్యక్షంగా 500 నుంచి వెయ్యి మందికి, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు అంచనా. పల్నాడు జిల్లాలో ఉన్న కూరగాయలు, మసాలాలు సంబంధిత 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'తో లింక్ అయి వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రోత్సాహం లభిస్తుందని చెబుతున్నారు. గుండ్లపల్లి ప్రాంతంలో ఇప్పటికే ఏపిఐసిసి ఇండస్ట్రియల్ గ్రోత్ సెంటర్ ఉన్నందున, ఈ పార్కు మరింత అభివృద్ధి సాధిస్తుందని భావిస్తున్నారు.

బ్యాంకు రుణాలతో ఆర్థిక ప్రగతి సాధించండి : జీవీ



మెగా చెక్కును అందిస్తున్న ఎంపీ, చీఫ్‌విప్, జిడిసిసిబి చైర్మన్

ప్రజాశక్తి - వినుకొండ

బ్యాంకు రుణాలు పొంది లాభసాటి వ్యాపారాలు చేసి ఆర్థిక ప్రగతి సాధించాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు సూచించారు. స్థానిక తిమ్మాయపాలెం రోడ్డులోని 'వై' కన్వెన్షన్ హాలు నందు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (ఎపిజిబి) ఆధ్వర్యంలో సోమవారం రుణమేళా నిర్వహించగా వారు మాట్లాడుతూ బ్యాంకర్లు సన్న చిన్న కారు రైతులతోపాటు చిన్నచిన్న వ్యాపారాలు, చేతివృత్తుల వారిని ప్రోత్సహించి రుణాలివ్వాలని కోరారు. గొర్రెలు, గేదెలు, కోళ్ల పెంపకాలతో పాటు చిన్న తరహా పరిశ్రమలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీ రుణాలు అందిస్తున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతం వారికి 35 శాతం, పట్టణ ప్రాంతాల్లో వారికి 15-20 శాతం వరకు రాయితీ రుణాలిస్తున్నట్లు చెప్పారు. వీటిని పొంది తిరిగి చెల్లిస్తే కొత్త రుణాలు పొందొచ్చన్నారు. బ్యాంకర్లు రైతులను ప్రోత్సహించాలని, ఉద్యాన పంటల సాగుతో పాటు, క్రాప్, సీసీలోన్లు సకాలంలో ఇచ్చి ఆదుకోవాలని కోరారు. పల్నాడు జిల్లాలో డ్వాక్రా మహిళలకు రూ.680 కోట్ల డ్వాక్రా రుణాలను ప్రభుత్వం ఇచ్చిందని, ప్రతి కుటుంబం తలసరి ఆదాయం ఏడాదికి రూ.55 లక్షలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా పలువురికి రుణ మంజూరు పత్రాలు, చెక్కులను అందజేశారు. జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, లీడ్ బ్యాంకు మేనేజర్, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వరికపూడిసెల పనులు చేపట్టాలి

ప్రజాశక్తి - కారంపూడి

పల్నాడు ప్రాంతంలో 70 ఏళ్ల నుండి కలగా ఉన్న వరికపూడిసెల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని సత్వరం చేపట్టి పూర్తి చేయాలని వరికపూడిసెల సాధన సమితి, సిపిఐ, ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు తహాశీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్‌కు సోమవారం వినతిపత్రాన్ని ఇచ్చారు. సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వెల్దుర్తి మండలంలో సుమారు 2 వేల అడుగుల బోరు వేసినా నీరు పడడం లేదని, రాబోయే బడ్జెట్ సమావేశాల్లో అయినా ఈ ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించాలని కోరారు. సిపిఐ మండల కార్యదర్శి షేక్ సైదా, వివిధ సంఘాల నాయకులు బి.వీరయ్య, కె.సురేష్, డి.అంజి, పి.శ్రీను, రవీంద్రారెడ్డి, హనుమంతరావు పాల్గొన్నారు.

పేదల ప్లాట్లలోని మట్టిని తవ్వి అమ్మకం..

ప్రజాశక్తి - నకరికల్లు

గతంలో జగనన్న కాలనీకి తోలిన మట్టిన ప్రస్తుతం కూటమి పార్టీ నాయకులు తవ్వేసుకుంటున్నారు. మండలంలోని నరసింగపాడులో వైసిపి ప్రభుత్వ హయాంలో 50 మందికి స్థానిక పూడిగోడు ప్రాంతంలో ప్లాట్లు ఇచ్చారు. ఈ లే అవుట్‌ను చదును చేయడం కోసమని అప్పట్లో స్థానిక కొండ మట్టిని తోలించారు. అయితే ఈ మట్టిని రెండ్రోజుల నుండి కొందరు అక్రమార్కులు పొక్లెయినర్ పెట్టి తవ్వించి ట్రాక్టర్ల ద్వారా తలించుకుంటున్నారు. గ్రామంలోనే ఇతరులకు ఈ మట్టిని ట్రక్కు రూ.700 చొప్పున అమ్ముకుంటున్నట్లు తెలిసింది. దీనిపై తహశీల్దార్ పుల్లారావును వివరణ కోరగా.. మట్టి తరలిస్తున్నట్లు తెలియడంతో విఆర్‌ఓను పంపించి ఆపించామని, మట్టిని తరలించిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

చెంచు కాలనీలో కొండచిలువ కలకలం

ప్రజాశక్తి - నకరికల్లు

మండల కేంద్రమైన నకరికల్లు కొండకి దిగువన ఉన్న చెంచు కాలనీ వద్ద సోమవారం ఇంటి స్థలాన్ని బాగు చేస్తుండగా కొండచిలువ ప్రత్యక్షమైంది. సుమారు 13 అడుగుల కొండచిలువ కొన్ని రోజులుగా జనవాసాల మధ్య తిరుగుతుండడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. కాలనీలో సరైన విద్యుత్ సదుపాయం లేకపోవడంతో సాయంత్రం పూట ఎవరి ఇళ్లకు వారు త్వరగా చేరుకుంటున్నారు. కొండచిలువను అటవీ శాఖ అధికారులు త్వరగా పట్టుకుని జూకు తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

తెలుగుకు వెలుగునందించిన సిపి బ్రౌన్

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో సి.పి. బ్రౌన్ జయంతిని సోమవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ప్రిన్సిపల్ సింహాద్రి, విద్యావేత్త నారాయణపురం శ్రీనివాసరావు పూలమాలలేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు భాషకు వెలుగును అందించిన మహానీయుడు సిపి బ్రౌన్ అని కొనియాడారు. తెలుగు భాషకు, సాహిత్యానికి బ్రౌన్ చేసిన కృషి అజరామరమన్నారు. తెలుగు భాషకు నిఘంటువుని రూపొందించారని, వేమన పద్యాలను ఆంగ్ల భాషలోకి అనువదించారని, తాళపత్రగ్రంథాలను వెతికి తీశారని తెలిపారు. తెలుగు వాగ్మయ్యాన్ని ఆంగ్లంతో పాటు ప్రపంచ భాషల్లోకి అనువందించిన ఘనత బ్రౌన్ దక్కుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భాగ్యమేరి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హాకీ ఉమ్మడి గుంటూరు జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

స్కూల్ గేమ్స్ ఉమ్మడి గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో సత్తెనపల్లి మండలం నందిగామ జెడ్‌పి పాఠశాలలో హాకీ అండర్-19 బాలబాలికల జిల్లా జట్ల ఎంపికలు సోమవారం జరిగాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని వివిధ కళాశాలలు, పాఠశాలల నుండి 150 మంది క్రీడాకారులు హాజరవగా ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్-19 స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి జి.నరసింహారావు, విద్యా కేంద్రం జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి.శివరామకృష్ణ ఎంపికలను పర్యవేక్షించారు. ఎంపికైన వారు విశాఖపట్నం జిల్లా నక్కపల్లిలో జరిగే 69వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొంటారని నరసింహారావు తెలిపారు. కార్యక్రమంలో విద్యాకేంద్రం కళాశాల ప్రిన్సిపాల్ షేక్ మౌలాలి, పిఇటిలు జి.సాంబశివరావు, ఎల్.పిచ్చయ్య, బి.అనిల్‌దత్తా నాయక్, టి.భాస్కరరావు, బి.వీరచంద్ర, కె.సునీత, పి.వాణీ సునీల పాల్గొన్నారు.

బాలుర జట్టు : వై.చంటిబాబు, ఎ.గణేష్, పి.నవీన్, కె.సాగర్, షేక్ అమిత్, కె.జాన్‌విల్సన్, షేక్. రియాజ్, ఎం.నీరజ్, ఎస్.కృష్ణమనోహర్, కె.సాయి సురేంద్ర, బి.సాయిశ్రీ రామ్, జి.ఉదయ్ కిరణ్, పి.శౌరి కిరణ్, టి.జగన్, కె.శ్యామ్ కుమార్, ఎం.మనోహర్, జె.పవన్ కుమార్, స్టాండ్ బైలుగా వై.సాత్విక్, షేక్ సర్దార్, షేక్ మొహిద్దిన్ భాష లు ఎంపికయ్యారు **బాలికల జట్టు :** ఎ.వందన, షేక్ ఉమేరా, టి.లోహిత కష్ణకుమారి, టి.ఝాన్సీ లక్ష్మి, బి.హారిక, ఆర్.లీలా ప్రసన్న, పి.కోమలి, పి.శ్రీలేఖ, పి.దుర్గా మహేశ్వరి, షేక్.కరిష్మా, ఎం.రోషితా సాయి, జి.అమృత వర్షిణి, సిహెచ్.కీర్తిశ్వేత, డి.వర్షిణి, ఒ.దీవెన, పి.అక్షయ, ఎం.పల్లవి, బి.మానస, స్టాండ్ బైలుగా బి.యోగిత, వై.సుస్మిత, సిహెచ్. దివ్య, షేక్ సమీరా ఎంపికయ్యారు.

రైతులకిచ్చిన హామీలు గాలికి వదిలేసిన ప్రభుత్వం

- ఢిల్లీలో జరిగిన రైతాంగ ఉద్యమం స్ఫూర్తిగా ముందుకు సాగాలి
- రైతు సంఘం డివిజన్ కమిటీ మహాసభలో శివశంకరరావు

ప్రజాశక్తి - తెనాలి

రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నా శివశంకరరావు అన్నారు. స్థానిక ఐతానగర్ నన్నపనేని సీతారామయ్య, సరస్వతమ్మ కళ్యాణ మండపంలో ముద్దన సాంబశివరావు అధ్యక్షతన సోమవారం జరిగిన రైతు సంఘం డివిజన్ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. అన్నదాత సుఖీభవ పేరిట ప్రతి రైతుకు ఎకరానికి రూ.20 వేలు చెల్లిస్తామని, పాడి రైతులు గేదెల కొనుగోలుకు సబ్సిడీ రుణాలు ఇస్తామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో పత్తి రైతులు దిక్కుతోచని పరిస్థితులలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, మిర్చి రైతులు ధర లేక దిగాలు పడుతున్నారని చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిస్థితి అధ్వానంగా ఉందని, డెల్టా ఆధునీకరణ ఊసే లేదని చెప్పారు. దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదంలో పసుపు నష్టపోయిన రైతులకు మూడేళ్ళు కావస్తున్నా పరిహారం దక్కలేదని, కొద్ది మొత్తంలో భీమా చెల్లింపు తప్ప ప్రయోజనం చేకూరలేదన్నారు. ఇప్పటికీ బీమా సొమ్ము కానీ, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం నుంచి గాని, ప్రభుత్వం నుంచి గాని రైతులకు రూ.22 కోట్లు రావాల్సి ఉందన్నారు. రైతులను ఆదుకోవటంలో ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. ఈ పరిస్థితులలో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు రైతులు ఢిల్లీలో కొనసాగించిన ఉద్యమ స్ఫూర్తితో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు రైతులు సమాయత్తం కావాలన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బాబు ప్రసాద్ మాట్లాడుతూ పంచవర్ష ప్రణాళికలు సమగ్రంగా అమలైతే రైతులు సుభిక్షంగా ఉంటారని, పాడి పరిశ్రమ కోసం నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డ్ రూపొందించిన క్షీర విప్లవాన్ని సైతం పాలకులు నీరు కార్చారన్నారు. ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు మద్దతు ధర లేదని, రైతాంగ సమస్యలపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. రైతు సమస్యలను చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకే రైతు సంఘం మహాసభ నిర్వహించినట్లు చెప్పారు. నెలాఖరుకు జిల్లా మహాసభ గుంటూరులో జరగనుందని దానికి రైతులు సమాయత్తం కావాలన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో ఇప్పటివరకు నిర్వహించిన పోరాటాలను వివరించి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. కార్యక్రమంలో వేజెండ్ల సబిత, తాటి వెంకటేశ్వరరావు, ఎం.శివకుమారి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు, పలువురు రైతు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జొన్నా శివశంకరరావు

ధర్నాలో మాట్లాడుతున్న యూనియన్ ప్రధాన కార్యదర్శి బాలాజీ

ఎరియర్స్ వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

ఎయిమ్స్ కార్మికులకు ఎరియర్స్ వెంటనే చెల్లించాలని మంగళగిరి ఎయిమ్స్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.బాలాజీ అన్నారు. మంగళగిరి ఎయిమ్స్ లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు, కార్మికులకు వెంటనే ఎరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళగిరి ఎయిమ్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎయిమ్స్ గేటు వద్ద జరుగుతున్న నిరసన కార్యక్రమం సోమవారం నాటికి ఏడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా నిరసన దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఎయిమ్స్ యాజమాన్యం గతంలో పనిచేసిన కార్మికులకు ఎరియర్స్ వెంటనే చెల్లించాలని కోర్టు తీర్పు చెప్పినప్పటికీ యాజమాన్యం అమలు చేయడం లేదని విమర్శించారు. వెంటనే ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ యూనియన్ నాయకులు కె.బుజ్జి బాబు, గాలి శ్రీనివాసరావు, ఎ.రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ నాయకులు

చేనేత కార్మికుల ప్రదర్శనను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మంగళగిరి

చేనేత కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కార్మికుల మజూరి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచాలని కోరుతూ 12వ తేదీన జరిగే ప్రదర్శనను జయప్రదం చేయాలని సమన్వయ కమిటీ కోరింది. సోమవారం మగ్గాల షెడ్డులలో ఉన్న కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. 12వ తేదీన మంగళగిరి పట్టణంలో చేనేత కార్మికుల భారీ ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు. కార్మికులందరూ సంఘటితంగా ఉండి ఉద్యమం చేస్తేనే వేతనాలు పెరుగుతాయని అన్నారు. అనంతరం మాస్టర్స్ వీవర్స్ అసోసియేషన్ వారికి మెమోరాండం సమర్పించనున్నారు. చేనేత కార్మికులు ఈ ప్రదర్శనలో ఐకమత్యంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ కమిటీ కన్వీనర్ పిల్లలమర్రి బాలకృష్ణ, కమిటీ సభ్యులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, గుత్తికొండ ధనుంజయ్‌రావు, జంజనం వెంకట సుబ్బారావు, రామనాథం పూర్ణచంద్రరావు, కూరపాటి కోటేశ్వరరావు, కౌతవరపు వెంకటేశ్వరరావు, జి.వెంకటేశ్వరరావు, వి.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు తీర్పు అమలు చేయని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు, వర్కర్లకు వెంటనే కోర్టు తీర్పు ప్రకారం ఎరియర్స్ చెల్లించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ డిమాండ్ చేశారు. మంగళగిరి ఎయిమ్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎయిమ్స్ గేటు వద్ద జరుగుతున్న నిరసన శిబిరాన్ని సోమవారం ఆయన సందర్శించి సిపిఎం జిల్లా కమిటీ తరపున మద్దతు తెలియజేశారు. కోర్టు గతంలో పనిచేసిన సెక్యూరిటీ గార్డులకు, వర్కర్లకు 69 లక్షలు ఎరియర్స్ చెల్లించాలని తీర్పు చెప్పినప్పటికీ ఇంతవరకు కాంట్రాక్టర్ చెల్లించకపోవడం దారుణమని అన్నారు. ఎయిమ్స్ యాజమాన్యం కలగజేసుకొని కాంట్రాక్టర్ని పిలిపించి, యూనియన్ నాయకులతో చర్చలు జరిపి చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఎయిమ్స్‌లో కార్మికులకు ఇలా అన్యాయం జరగడం దారుణమని అన్నారు. గత వారం రోజులుగా నిరసన కార్యక్రమం చేస్తున్నా నిర్లక్ష్యంగా కాంట్రాక్టర్ వ్యవహరించడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎ.ఎస్. చెంగయ్య, వేముల దుర్గారావు, సిఐటియు తాడేపల్లి రూరల్ నాయకులు పి.కృష్ణ, రైతు సంఘం నాయకులు కాజా వెంకటేశ్వరరావు, యూనియన్ నాయకులు కె.బుజ్జి బాబు, ఎ.రవి, కె.సతీష్, గాలి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

బాలోత్సవ బ్రోచర్ ఆవిష్కరణ..

ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల 29, 30 తేదీలలో స్థానిక అరవింద మోడల్ స్కూల్లో జరిగే మూడవ పిల్లల పండుగ బాలోత్సవ బ్రోచర్‌ను నిర్వాహకులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు బాల ఉత్సవం కార్యక్రమం ఉపయోగ పడుతుందని అన్నారు. మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, దుగ్గిరాల తుళ్లూరు మండలాల పరిధిలో ఉన్న పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులంతా ఈ ఉత్సవాలలో పెద్ద సంఖ్యలో పాల్గొనే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం రాష్ట్ర బాధ్యులు పి.మురళీకృష్ణ, మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం గౌరవాధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరావు, అధ్యక్షులు వివి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆర్ శాంతి రెడ్డి, కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, అమరావతి బాలోత్సవం బాధ్యులు ఐజాక్ న్యూటన్, ఉపాధ్యక్షులు జి.ఎస్.ఆర్.మోహన్ రావు, ఎం.విజయ మోహన్‌రావు, కార్యదర్శులు పి.రాజశేఖర్, చాగంటి అరవింద్, ఎస్.బాలకృష్ణ, గౌరవ సలహాదారులు వి.వెంకటేశ్వరరావు, వల్లభనేని వాణి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఎంపిక

విద్యార్థినిని అభినందిస్తున్న షేక్ చినరంగ షరీఫ్, హెచ్‌ఎం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

పల్నాడు జిల్లా వినుకొండ లయోలా హైస్కూల్లో శనివారం జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లాల ఖోఖో పోటీ వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్ విద్యార్థిని ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందని హెచ్‌ఎం కాకుమాను జోజప్ప తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన హేమలతను అభినందించారు. పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ ఎస్.కె బషీరా, గ్రామ పెద్దలు కాట్రగడ్డ మధుసూదన రావు, గ్రామ మాజీ సర్పంచ్ లు షేక్ చిన్న రంగా షరీఫ్, ఈ పూరి బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు మెల్లంపూడి రవి, నూతక్కి రవి, కె.సతీష్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పలువురు హేమలత ను అభినందించారు. రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో హేమలత విజయం సాధించి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు.

కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలని కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు పేర్కొన్నారు. కాజా గ్రామ సచివాలయ అధికారులకు సోమవారం రైతుల, గ్రామ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ యజమాని సంతకంతో పని లేకుండా పంట రుణాలు కౌలు రైతులకు అందించాలని కోరారు. నూటికి 70 శాతం మంది కౌలు రైతులు సాగు చేసుకుంటున్నారని ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం కౌలు రైతులకు ఇవ్వాలని కోరారు. కాజ, పుల్లయ్య నగర్ ప్రాంతాలలో ఎంతో కాలంగా ప్రభుత్వ భూమిలో ఇల్లు వేసుకొని నివాసం ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. గ్రామాలలో రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదని చిన్న వర్షాలకు రోడ్లు చిత్తడిగా మారుతున్నాయని చెప్పారు. యాదవపాలెం ఏరియాలో చిన్న వర్షాలకు రోడ్లపైకి నీరు వచ్చి చేరుతుందని చెప్పారు. పశ్చిమ బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో మురుగునీరు వెళ్ళేందుకు కాజ వైపు మళ్ళిస్తున్నారని ఇది సవరించాల్సిన అవసరం ఉందన్నారు. అపార్ట్మెంట్లు పెరుగుతున్న నేపథ్యంలో వాటి నుండి వచ్చే మురుగునీరు లోతట్టు ప్రాంతాలపై పడుతున్నదని ఈ క్రమంలో డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టం కుదించే ప్రయత్నం చేస్తున్నదని, 33 శాతం పైన నష్టం ఉంటేనే లెక్కింపు చేస్తామని చెప్పడం సరికాదని శాతంతో పని లేకుండా నష్టపోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కఅషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు అప్పికట్ల ప్రకాష రావు, ఆర్ల కోటేశ్వరరావు, ఆర్దల పున్నయ్య, చెన్నం వెంకటరావు, రైతు సంఘం మండల కార్యదర్శి తమ్మా ప్రసాద్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి.కోటేశ్వరి, గోపాల్ రెడ్డి సత్యమారెడ్డి పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామరావు

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం అభిమాని మృతి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని చిలువూరు గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతిపరుడు కోట అంజయ్య (90) సోమవారం మృతి చెందారు. వ్యవసాయ కూలీల పోరాటం కనీస వేతనాల పోరాటాలలో పాల్గొని రైతుల సమస్యలపై నిరంతరం కృషి చేశారన్నారు. సిపిఎం మండల కార్యదర్శి జెట్టి బాలరాజు మృత దేహంపై పూలమాలు వేసి నివాళుల ర్పించారు. అంజయ్యకు నలుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు. కార్యక్రమంలో ఎం.దుర్గ, కె.జ్యోతి, జి.యోహాను, కె.రాజా, కె.భిక్షాలు, ఎస్.కోటేశ్వరావు, కె.శ్రీను, కె.ఏసు పాల్గొని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు

తారురోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అర్వపల్లి-ఉప్పలపాడు బైపాస్ రోడ్డు వరకు రూ.60 లక్షల పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక గ్రాంటు నిధులతో నిర్మించనున్న తారు రోడ్డు నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమపాలన సాఫీగా సాగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో నరసరావుపేట నియోజకవర్గంలో అనేకాభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అండతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

టిడిపి సభ్యత్వం ఉన్న కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు పార్టీ నిధుల నుంచి ఒక్కొక్కరికి రూ.5లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన రొంపిచర్లకు చెందిన చెరుకూరి సురేష్, నరసరావుపేటకు చెందిన రంగశివ, నరసరావుపేట మండలం రావిపాడు గ్రామానికి చెందిన పట్టపు లాజర్, నరసరావుపేట మండలం ఇక్కుర్రు గ్రామానికి చెందిన జజ్జరి నాగరాజు కుటుంబ సభ్యులకు మొత్తం రూ. 20లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



పాండునాయక్‌ను సన్మానిస్తున్న గిరిజనులు

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

వెనుకబడిన పల్నాడు జిల్లాలోని గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కేతావత్ పాండునాయక్ అన్నారు. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా నూతనంగా ఎన్నికైన పాండునాయక్ విజయపురిసౌత్‌లోని సేవాలాల్ మహరాజ్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా తాను ఎంపికయ్యేందుకు కృషి చేసిన ఎంపీ లావు శ్రీకష్ణ దేవరాయులకు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. గిరిజన తండాల్లో అట్రాసిటీ కేసుల మీద రెవిన్యూ, పోలీస్ డిపార్టుమెంట్లతో మమేకమై క్యాంపెనింగ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. గిరిజన టీడీపీ సీనియర్ నాయకుడు కరంటోత్ పాండునాయక్, ముడావత్ బాలాజీ నాయక్, బీమలానాయక్, సోమానినాయక్, ముడావత్ శివ పాల్గొన్నారు.

17న చలో ఢిల్లీ

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల17న చేపట్టనున్న చలో ఢిల్లీ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కంచర్ల జానుబాబు మాదిగ అన్నారు. సోమవారం ఆయన మాట్లా డుతూ ప్రతి సంఘం తమ నేతలను కార్యకర్తలను తరలిస్తూనే ఒక్కొక్కరు ఒక్కో విద్యార్థినైనా తీసుకొని రావాలన్నారు సామాజిక న్యాయం కోరుకునే అన్ని వర్గాల వారు కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

కలెక్టర్, ఎమ్మెల్యేచే తొలి పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని జానపాడు రోడ్డులోని అమర లింగేశ్వర మిల్లులో సోమవారం జిల్లాలో మొదటి పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కత్తికా శుక్లా మాట్లాడుతూ రానున్న ఐదు రోజుల్లో జిల్లాలో మొత్తం 11 పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తా మన్నారు. జిల్లాలో మొదట పత్తి సాగు ప్రారంభించే గురజాల నియోజకవర్గం నుంచి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కార్యక్రమం ప్రారంభిస్తున్నామన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, కొనుగోలు నిబంధనలపై రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామ సచివాలయాల స్థాయిలో వ్యవసాయ అసిస్టెంట్లకు ఇదివరకే శిక్షణ ఇచ్చామని చెప్పారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు మాట్లాడుతూ పత్తి పంటకు బహిరంగ మార్కెట్‌తో పోలిస్తే గణనీయంగా ఎక్కువగా రూ.8,110 ల మద్దతు ధరను మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఉపేంద్ర కుమార్, ఆర్డీవో మురళీ కష్ణ, సీసీఐ అధికారులు పాల్గొన్నారు.

ఖోఖో రాష్ట్ర స్థాయి పోటీలకు 'వాగ్దేవి' విద్యార్థులు

ప్రతిభ చాటిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వినుకొండ లయోల హైస్కూల్‌లో ఈ నెల 8న స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-17 ఖోఖో జిల్లా ఎంపికలలో తమ కళాశాల విద్యార్థులు ఆరుగురు ప్రాతినిధ్యం వహించగా ఉత్తమ ప్రతిభ చాటిన ముగ్గురు విద్యార్థినిలు రాష్ట్ర స్థాయి పోటీలకు బాలికల విభాగంలో పసుపులేటి తిరుపతమ్మ, బోరుగడ్డ సౌజన్య, షేక్ నజ్మా ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వర రావు తెలిపారు. సోమవారం కళాశాల లో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులను సత్కరించిన అనంతరం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాడెంట్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు నెల 28 నుండి 30 తేది వరకు 3 రోజుల పాటు విజయనగరం జిల్లాలో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో గుంటూరు జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. కళాశాల డైరక్టర్లు కాట్ల రామ కోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్ర ప్రసాద్, పాశం కష్ణారావు, పి.వి అచ్యుతరావు, ఫిజికల్ డైరక్టర్ రాయల ఆంజనేయులు విద్యార్థులను అభినందించారు.

చెస్ టోర్నమెంట్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గుంటూరు శ్యామల నగర్‌లోని వికాస్ స్కూల్‌లో ఈ నెల 8న గుంటూరు నైట్స్ క్యాసిల్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్‌రావు సోమవారం తెలిపారు.6 వ తరగతి విద్యార్థిని శ్రావణి అండర్-11 విభాగంలో 3వ స్థానం, నిఖిల్, సాయి కుందన్ రాజ్ అండర్-14 విభాగంలో 10వ స్థానం పొంది మెడల్స్ గెలుచుకున్నారన్నారు. తమ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన వారిని డైరెక్టర్ నాగోతు సబితా, ప్రిన్సిపాల్ రేఖ పులేకర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో పాఠశాల చైర్మన్, తదితరులు

వీఆర్వోలకు సన్మానం

ప్రజాశక్తి - మాచర్ల

మొంథాతుపాన్ సందర్భంగా వీఆర్వోలు నిరంతర పర్యవేక్షణ చేస్తూ ప్రజలకు సేవలు అందించారని తహాశీల్దార్ కిరణ్ కుమార్ అన్నారు. ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ, అటు ప్రజల ఇటు ఉన్నతాధికారుల ప్రశంసల ను అందుకోవటం అభినందనీయమన్నారు. ఇటీవల మెంథా తుపాన్‌లో ప్రజలకు సేవలు అందించిన విఆర్ఓలను తహాశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన అభినంధించి మాట్లాడారు. ప్రకృతి విపత్తులో రెవెన్యూ ఉద్యోగులు మొంథా తుఫానులో అందించిన సేవలను గుర్తించి కలెక్టర్ కృత్తిక శుక్ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకోవడం మాచర్లకే గర్వకారణమన్నారు. వీఆర్వో ఆరుమళ్ళ నాగేశ్వరరావు, అనిత, వీఆర్ఏ కోటయ్యను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ బత్తుల వాణి, ఆర్ఐ అనిల్‌కుమార్, వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్ఏ కోటయ్యను సన్మానిస్తున్న తహాశీల్దారు, సిబ్బంది

గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందజేస్తున్న వెంకటేశ్వర్లు

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - అమరావతి

గర్భిణీకి పౌష్టికాహారం కవచం లాంటిదని భవిష్యత్తు తరానికి ఆరోగ్యకరమని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ హస్తినాపురం బ్రాంచ్ మేనేజర్ గుడిపూడి వెంకటేశ్వర్లు అన్నారు. జన చైతన్య సమితి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి వివిధ గ్రామాల నుండి స్కానింగ్, పలు రకాల వైద్య పరీక్షలను చేయించుకునేందుకు వచ్చే గర్భిణీలకు సోమవారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాల నుండి వచ్చే గర్భిణీలు ఆకలితో ఇబ్బందులు పడకుండా ఉండాలని గొప్ప మనసుతో పౌష్టికాహారాన్ని ఏడు నెలలుగా అందిస్తున్న జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఆదర్శనీయులని అన్నారు. సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు, ప్రతినిధి షేక్ సుభాని తెలుగు రైతు జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి పరుచూరి పూర్ణచంద్రరావు, పాల్గొన్నారు. అనంతరం గర్భిణీలకు పెరుగన్నం, రాగి జావా, కోడిగుడ్లు, డ్రైఫ్రూట్స్ లడ్లు, ఆపిల్‌కాయలు, డ్రాగన్ ఫ్రూట్స్, అరటిపళ్లు, బెల్లంతో చేసిన శనగ పప్పు ఉండలు, ఖర్జూరాలను పంపిణీ చేశారు.

ముప్పాళ్ల ఎస్ఐగా అనిల్‌కుమార్

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ముప్పాళ్లఎస్ఐగా పి.అనిల్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా ఒంగోలు సిసిఎస్ నుంచి సాధారణ బదిలీపై ముప్పాళ్ల పోలీసు స్టేషన్‌కు వచ్చారు. ముప్పాళ్లలో పని చేసిన ఎస్ఐ వి.సోమేశ్వర రావు స్పెషల్ బ్రాంచికి బదిలీ అయ్యారు. ఎస్ఐ పి.అనిల్‌కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

సిద్ధి బ్రోన్‌కు నివాళి అర్పిస్తున్న రఫాని, తదితరులు

సిద్ధి బ్రోన్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం సిద్ధి బ్రోన్ జయంతి వేడుకలను చైర్మన్ రఫాని అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సిద్ధి బ్రోన్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఆదేశాల ప్రకారం ఈ కార్య క్రమాన్ని నిర్వహించామన్నారు. మున్సిపల్ చైర్మన్ రఫాని మాట్లాడుతూ సిద్ధిబ్రోన్ రచనలు, కథలను ఆంగ్లం నుండి తెలుగులోకి అనువదించడం ద్వారా నేటి యువత ఎంతో మంది పుస్తకాలు చదవడం ప్రారంభించారని, ఇది ఒక మంచి పరిణామని కొని యాడారు. సిద్ధి బ్రోన్ సాహితీ సేవను ఆయన గుర్తు చేసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, డిఈ రహిమ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మందులు పంపిణీ చేస్తున్న పశుసంవర్ధకాధికారులు

గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం

ప్రజాశక్తి-దాచేపల్లి

ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామంలో పశువుల గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎదకురాని పశువులకు గర్భకోశ వ్యాధికి చికిత్స, నట్టల నివారణ, ఆరోగ్యం బాగాలేని 70 పశువులకు వైద్యం అందించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిచ్చంశెట్టి లక్ష్మీ నారాయణ, కొప్పుల నాగేశ్వరరావు, పశు సంవర్ధకశాఖ డాక్టర్ శ్రీనివాసరావు, తంగెడ పశు వైద్యాధికారి డాక్టర్ నార్ల చెన్నయ్య, వైద్యాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, ఎల్ఎస్ఏ బి. చంద్రశేఖర్, ఏహెచ్ఎస్ సిహెచ్ లావణ్య, గోపి, పూజితా, అక్షిత, రామకృష్ణ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

లీడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాంలో విద్యార్థులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రాజెక్టును వివరిస్తున్న విద్యార్థి

స్థానిక నారాయణ స్కూల్‌లో విద్యార్థుల లీడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాంను ఈనెల 7, 8వ తారీఖులల్లో నిర్వహించినట్లు ఆ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.శేషగిరిరావు సోమవారం ఒక ప్రక టనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ తరగతుల్లో నేర్చుకున్న విషయాలు చేసిన ప్రాజెక్టులు, అసైన్మెంట్లు, క్రియేటివ్‌వర్క్‌ను తల్లిదండ్రుల ముందుంచారని పేర్కొన్నారు. చిన్న వయ్యసులోనే ధైర్యంగా తాము చేసిన వాటిని వారి తల్లిదండ్రులకు వివరించిందుకు ప్రిన్సిపాల్ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సి పాల్‌నాగవర్ధని, జెడ్‌సిఓ. గౌసియా, ఏ.జి.ఎం. లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

కె.ఎల్.రావు కాలనీ వాసులకు 60 గజాలు ఇంటి స్థలం

ప్రజాశక్తి- తాడేపల్లి

సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణం సందర్భంగా, కె.ఎల్.రావు కాలనీలో నిర్మించే నిర్మాణం చేసే స్టీల్ బ్రిడ్జి కోసం కాలనీలో ఇల్లు కోల్పోయే 87 మంది లబ్ధిదారులకు 60 గజాల చొప్పున ఇంటి స్థలం కేటాయిస్తామని కమిషనర్ ఎస్.కె.అలీంబాషా ప్రకటించారు. సోమవారం సాయంత్రం తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయంలో ఇల్లు కోల్పోతున్న బాధితుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రకాష్ నగర్ లోని యూపీహెచ్సీ అర్బన్ హెల్త్ కేంద్రం సమీపంలోని సుమారు 60 సెంట్లు స్థలాన్ని 50 మందికి ఇవ్వటానికి నిర్ణయించారు. మిగతా 27 మంది కి ఆత్మకూరు వద్ద గల జగనన్న కాలనీ సమీపంలో ఇవ్వటానికి నిర్ణయించినట్లు తెలిపారు. ప్లాట్లను లాటరీ పద్ధతిలో తీసి రెండు రోజుల్లో అప్పజెప్పటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈలోగా స్థలాలను చదును చేయటం జరుగుతుందని వివరించారు. ప్రస్తుతం కె.ఎల్.రావు కాలనీలో నివాసముంటున్న ఇల్లు తొలగించే బాధితుల ఇంటిని బట్టి అధికారులు నష్టపరిహారాన్ని అంచనా వేసి నగదు జమచేస్తామన్నారు.

సమావేశంలో పాల్గొన్న నిర్వాసితులు, మాట్లాడుతున్న కమిషనర్ ఆలీం బాషా

బాధితులు కోరుతున్నది ఏమిటి

కె.ఎల్.రావు కాలనీలో ఇల్లు కోల్పోయే బాధితులు తమ కుటుంబంలో తండ్రి, కుమారుడు లేదా కుమార్తె ఉన్నాయి ఎడల ఇద్దరికీ పక్క పక్కనే ఫ్లాట్లు వచ్చే విధంగా స్థలాలు ఇవ్వాలని కోరుతున్నారు. దీనికి కమిషనర్ సమాధానం చెబుతూ లాటరీ పద్ధతిలోనే 60 గజాలు చొప్పున ఫ్లాట్ కేటాయించడం జరుగుతుందని తేల్చి చెప్పారు.

మంత్రి ఇచ్చిన హామీని అమలు చెయ్యాలి - సిపిఎం

కూటమి ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు కె.ఎల్.రావు కాలనీలో ఇళ్ల కోల్పోయే బాధితులు అందరికీ రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని సిపిఎం పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు కోరారు. ఇంటి నిర్మాణానికి ప్రస్తుతం భవన నిర్మాణ మెటీరియల్ ధరలు పెరిగిన సందర్భంగా దానికి అనుగుణంగా నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇస్తానంటున్న స్థలాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. విద్యుత్ సౌకర్యంతో పాటు డ్రెయినేజీ వ్యవస్థ, రోడ్లు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి ప్రజలు అక్కడ నివాసం ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఛైర్మన్ వెలగ రాఘవయ్య చౌదరి

తైక్వాండో పోటీల్లో అక్షయ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మంగళగిరి సికె బాయ్స్ హైస్కూల్లో ఆదివారం నిర్వహించిన 7వ తైక్వాండో కరాటే జిల్లా పోటీలలో ప్రత్తిపాడు అక్షయా విద్యాలయం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. అందులో 12 మంది పాల్గొనగా 11 మందికి గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ అందుకున్నారు. ముగ్గురు విద్యార్థులు మన్నవ నాగప్రణవ్, జెట్టి శ్రీదాన్వి, షేక్ ఆఫియా భాను రాష్ట్ర స్థాయి పోటీలలో ఎంపిక అయ్యారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ఛైర్మన్ వెలగ రాఘవయ్య చౌదరి, డైరెక్టం వెలగ శ్రీవల్లి, ప్రిన్సిపాల్ సాగర జ్యోతి , ఉపాధ్యాయులు అభినందించారు.

న్యాయం చేయండి

ప్రజాశక్తి - తాడేపల్లి

తనకు అధికారులు న్యాయం చేయాలంటూ ఓ మహిళ సోమవారం తాడేపల్లి పోలీసులను ఆశ్రయించింది. దీనికి సంబంధించి బాధితురాలు బాల గురవమ్మ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2016 కృష్ణా పుష్కరాలు సందర్భంగా తన భర్త శివకృష్ణ పేరు మీద సీతానగరంలో నివాసం ఇల్లు ఉండేదని తెలిపింది. తనకు ఇద్దరు పిల్లలు సంతానం కలిగారని చెప్పింది. ఇటీవల తన భర్త అనారోగ్యంతో మృతిచెందాడని తెలిపింది. సీతానగరంలో ఇల్లు తొలగించిన సందర్భంగా పుష్కర్ కాలనీలో తమకు తాత్కాలికంగా ప్లాట్ తన భర్త శివకృష్ణ పేరు మీద కేటాయించారని వివరించారు. ఇటీవల అధికారులు పుష్కర కాలనీలో మాకు కేటాయించిన 101 నెంబర్ ప్లాట్ దగ్గర సోమవారం తన అత్త, మామ, మరిది, అసభ్యంగా తిట్టి దాడి చేశారని వాపోయింది. రెవెన్యూ అధికారులు విచారించి తనకు న్యాయం చేయాలని కోరింది.

మున్సిపల్ పిజిఆర్ఎస్‌కు ఐదు అర్జీలు

ప్రజాశక్తి - తెనాలి

పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఐదు అర్జీలు దాఖలయ్యాయని కమిషనర్ జె.రామ అప్పలనాయుడు తెలిపారు. ప్రధానంగా పట్టణ నలుమూలల నుంచి వచ్చిన సమస్యలలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి మీసేవ కేంద్రంలో ఉన్న ఇనుప మంచాలను తొలగించాలని, రోడ్డు ఎత్తు పెంచి సైడ్ కాలువ నిర్మాణం చేపట్టాలని, రక్షిత మంచినీటి సరఫరా సరిగా జరగని కారణంగా తొలగించాలని, బస్టాండ్ సమీపంలో స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని, అలాగే టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి రోడ్డు విస్తరణ చేపట్టి ట్రాఫిక్ సమస్యలపై అర్జీలు అందాయన్నారు. సమస్యలను త్వరితగతన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ వెల్లడించారు. కార్యక్రమంలో ఎంఈ శ్రీకాంత్,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని

ప్రజాశక్తి - మేడికొండూరు

విద్యార్థులు చదువోత పాటు అన్ని రంగాలలో రాణించాలని ఇంటిల్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కోనూరి జయకుమార్ సూచించారు. ఈనెల 7, 8, 9వ తేదీలలో వివిఐటి యూనివర్సిటీ లో జరిగిన బాలోత్సవం పాల్గొని విజేతలుగా నిలిచిన ఇంటెల్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థుల స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం సోమవారం ఏర్పాటు చేశారు. జయకుమార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి, ఇష్టంతో ఏ పని చేసిన మంచి ఫలితాలు దరి చేరతాయని అన్నారు. ప్రతి విద్యార్థి తన ముందు ఉన్న ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని ముందుకు సాగాలన్నారు. బాలోత్సవం కార్యక్రమంలో స్కూల్ నుండి పాల్గొన్న విద్యార్థినిలు ఇంగ్లీష్ స్పీచ్ జూనియర్ విభాగంలో ప్రధమ బహుమతి సాధించిన విద్యార్థిని సాయి దుర్గ, ముఖాభినయం జూనియర్ విభాగంలో మొదటి బహుమతి సాధించిన అక్షర సాయి, ఏకపాత్రాభినయం సీనియర్ విభాగంలో తృతీయ స్థానం సాధించిన వర్షమేఘన, లేఖా రచన సబ్ జూనియర్ విభాగంలో నాలుగవ స్థానం సాధించిన జాహ్నవి, ప్రయోగశాల విభాగంలో నాలుగవ స్థానం సాధించిన కార్తికేయ, అజీజ్, మహమ్మద్ సోహెల్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోనూరి అశోకా రాణి జయకుమార్, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన శ్రీవ్యాల్, స్ఫూర్తి ఫౌండేషన్ కోఆర్డినేటర్ కడియాల శివప్రసాద రావు, డాక్టర్ సి.ఎ.ప్రసాద్, పలువురు విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

బహుమతులు పంపిణీ చేస్తున్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్

చిత్రకళా పోటీల్లో కష్వి ఆర్ట్ ఇనిస్టిట్యూట్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

బాలల దినోత్స వాన్ని పురస్కరించుకుని, ఫారం ఫర్ ఆర్టిస్ట్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ ఎం.జి రోడ్ ఎంబివికేలో బాల, బాలికలకు చిత్రకాళా పోటీలలో తమ విద్యార్థులు ప్రతిభ చూపారని కష్వి ఆర్ట్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు లక్ష్మీకాంత్, వాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు సుమారు 500 మంది పాల్గొన్నారు. వీరిలో సబ్ జూనియర్ విభాగంలో తృతీయ బహుమతిని కుంచన పల్లి కష్వి ఆర్ట్ ఇనిస్టిట్యూట్ విద్యార్థిని ఎమ్. కార్తీక రెడ్డి 3వ తరగతి,సీనియర్స్ విభాగంలో తృతీయ బహుమతి టి. నాగఅభినందన్ గెలుచుకున్నారని పేర్కొన్నారు. విద్యతో పాటు తమ తమ నైపుణ్యాలను మెరుగుపరుచు కునేందుకు కృషి చేసిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల తల్లి తండ్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్తీక రెడ్డి, నాగ అభినందన్

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

ప్రజాశక్తి- తాడేపల్లి

కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలని కోరుతూ సోమవారం తాడేపల్లి పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై వైస్సార్సీపీ ప్రజా ఉద్యమం చేపట్టి గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లాలని జగన్మోహన్ రెడ్డి పిలుపు ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. గత ప్రభుత్వం హయాంలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారని, అందులో 5 మెడికల్ కాలేజీలు పూర్తి చేశారని, మరో 3 తుదిదశకు చేరుకున్నాయని వివరించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మెడికల్ కాలేజీలను పూర్తి చేయడానికి మనసు రావడం లేదని విమర్శించారు. మంగళగిరి గాలిగోపురం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, అధికారులకు వినతిపత్రం అందజేస్తామన్నారు. కావున ఈ కార్యక్రమంలో ప్రతిఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి. మండల అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, అమర నాగయ్య, పాటిబండ్ల కృష్ణమూర్తి, తాడేపల్లి పట్టణ కార్యదర్శి రోడ్డ ఏలీషా, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శులు ముదిగొండ ప్రకాష్, చిన్న పోతుల దుర్గారావు, రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, మేకవెంకటరామి రెడ్డి, షేక్ జావిద్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు మేడ వెంకటేశ్వరరావు(పండు),జిల్లా మైనారిటీ కార్యవర్గ సభ్యుడు సయ్యద్ సలాం, మండల మహిళా అధ్యక్షురాలు నాగ స్రవంతి అలాగే నియోజకవర్గ, తాడేపల్లి పట్టణ, మండల వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

342వ రోజుకు చేరిన సిమెంట్ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి -తాడేపల్లి

చట్టపరంగా తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 342వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను నాయకులు కూరపాటి స్టీవెన్, ఏనుగుల సాంబశివరావు, షేక్ సుభాని, ముసలా సాంబశివరావు, బూరగఅంకయ్య ప్రారంభించారు. దీక్షల్లో సిహెచ్. పిచ్చయ్య, బి.దానయ్య, ఆర్ఇశ్రాయిల్, డి.నాగేశ్వరావు, బి.సూర్యప్రకాష్ కూర్చున్నారు. యూనియన్ నాయకులు స్టీవెన్ మాట్లాడుతూ హైకోర్టులో కార్మికులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తుపాకులనాగేశ్వరావు, దుర్గాభవాని, శరమ్మా, ఇమాంభి, శివకుమారి,సువర్ణ, రిబ్కా పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ పనులు పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో చేపట్టిన సెంట్రల్ లైటింగ్ పనులను మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు సోమవారం పరిశీలించారు. పురపాలక సంఘ పరిధిలో నాలుగు వరుసల రోడ్డులో వైకుంఠపురం నుంచి విఎస్ఆర్ కళాశాల వరకు సెంటర్ డివైడర్లపై లైటింగ్ మరమ్మతులు చేపట్టారు. పనులను పరిశీలించిన కమిషనర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట మున్సిపల్ ఇంజనీర్ ఎం.శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి - ఫిరంగిపురం

పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

మండలంలోని కండ్రిక గ్రామంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి సిబ్బందికి అనూహ్య స్పందన లభించింది. మండల పరిధిలోని కండ్రిక గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని వెంకట్ సాయి ఫౌండేషన్ సీఈఓ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. యూఎస్ఏ నుండి వచ్చిన 20 మంది వైద్యులతో పాటు చిన్న అవుట్ పల్లి సిద్ధార్థ దంత వైద్య కళాశాల వైద్యులు ఈ శిబిరంలోపాల్గొని పలు సేవలను గ్రామస్తులకు అందించారు. గ్రామ ప్రజలకు కంటి, దంత, గుండె , సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు.

సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ సమావేశం

ప్రజాశక్తి - తెనాలి

ది తెనాలి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నవంబర్ నెల సమావేశం సోమవారం రూరల్ గ్రామం పెదరావూరు లక్ష్మీ కళ్యాణ మండపంలో నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించి పలు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన కల్పించాలని తీర్మానించారు. సభ్యులు పావులూరి రాంబాబు, రామినేని భుజంగ రావు, యలవర్తి సుభాష్ చంద్రబోసును సత్కరించారు. వన సమారాధన సందర్భంగా సహపంక్తి భోజనం చేశారు. జిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ మారౌతు సీతారామయ్యను సత్కరించారు. సమావేశంలో అధ్యక్షులు గుమ్మడి నారాయణ రావు, సెక్రటరి కావూరి నాగేశ్వర రావు, ఉపాధ్యక్షులు పావులూరి రాంబాబు, జాయంట్ సెక్రటరి రామినేని భుజంగ రావు, కోశాధికారి పి.మల్లికార్జున రావు, సభ్యులు పాల్గొన్నారు.

13న శ్రామిక మహిళ జిల్లా సదస్సు

ప్రజాశక్తి - మంగళగిరి

గుంటూరు జిల్లా శ్రామిక మహిళా జిల్లా సదస్సు ఈనెల 13న స్థాని సిఐటియు కార్యాలయంలో జరుగుతుందని సమన్వయ కమిట సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. సదస్సులో వర్కింగ్ ఉమెన్ రాష్ట్ర నాయకురాలు రమాదేవి, ఉమెన్ జిల్లా నాయకురాలు జి.రమణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ పాల్గొంటారని పేర్కొన్నారు.

కేంద్ర,రాష్ట్ర మంత్రుల పర్యటనకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వెంగళయపాలెం గ్రామంలోని మంచినీటి చెరువు వద్ద జరగనున్న జాతీయ వాటర్ షెడ్, అమృత్‌సరోవర్ అభివృద్ధి కార్యక్రమం నిర్వహణకు జిల్లా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తు న్నారు. కేంద్ర వ్యవసాయ, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి శివరాం సింగ్ చౌహాన్, కేంద్ర గ్రామాణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పలువురు రాష్ట్ర మంత్రులు హాజరు కానున్న ఈ కార్యక్రమానికి పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా ఎస్‌పి వకుల్ జిందల్ సోమవారం పరిశీలించారు. అదనపు ఎస్‌పి ఏ. హనుమంతు, డిఎస్‌పిలు బెల్లం శ్రీనివాస్, భానోదయ, ఎస్‌బి సిఐ అలహరి శ్రీనివాస్ నల్లపాడు సిఐ కె. వంశీధర్ వెంగళాయపాలెం, నల్లపాడు లయోళా పాఠశాలను సందర్శించి మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. మంచినీటి చెరువు కట్టపై కలియ తిరిగి, ఈ కార్యక్రమానికి సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి, కార్యక్ర మానికి అనువుగా అన్ని భద్రతా ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా భారీ కేడింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, కార్యక్రమానికి హాజరయ్యే కేంద్ర బందం సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ స్థులు మొదలైన వారి సంఖ్యను దష్టిలో ఉంచుకుని తగిన భద్రత మరియు బందోబస్తు చర్యలు చేప ట్టాలని సూచించారు. కార్యక్రమానికి వచ్చే వీవీఐపీలు, వీఐపీలు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రము ఖుల వాహనాల పార్కింగ్ కి సంబంధించి కేటాయించిన పార్కింగ్ స్థలాలను పరిశీలించి, వాహనాల పార్కింగ్‌కి సంబంధించి తగిన సూచిక బోర్డులను ఏర్పాటు చేసి, ఏ వాహనాలకు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లో ఆ వాహనాలను మాత్రమే పార్కింగ్ చేయించేలా చూస్తూ, ఎక్కడా ఎటువంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, రూట్ బందోబస్తు, ట్రాఫిక్ విధుల నిమిత్తం తగినంత మంది పోలీస్ అధికారులు, సిబ్బందినీ నియమించాలనీ సూచించారు.

నగరంలో రూ.66.38 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరంలో సుమారు రూ.66.38 కోట్లతో పలు డివిజన్లలో అభివద్ధి పనులను నిర్వహించటానికి స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని స్థాయిసంఘ అధ్యక్షులు, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. సోమవారం మేయర్ ఛాంబర్‌లో, నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి జిఎంసి స్థాయిసంఘ సమావేశం నిర్వహించి, పలు అభివద్ధి పనులకు ఆమోదం తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిపాదించిన 173 అంశాలకు సంబంధి ంచిన అభివృద్ధి పనులను స్థాయిసంఘ సభ్యులు, నగర పాలక సంస్థ వివిధ విభాగాదీ పతులతో విపులంగా చర్చించి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పలు డివిజన్లలో ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు రోడ్లు, డ్రైన్లు, త్రాగునీటి పైపు లైన్లు, గ్రీనరీ అభివృద్ధిపై అందించిన ప్రతి పాదనలపై చర్చించామన్నారు. నగరంలో ముఖ్యంగా నగర శివారులో, విలీన గ్రామాలలో అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపామన్నారు.సదరు సమావేశంలో స్థాయి సంఘ సభ్యులు ఈరంటి వర ప్రసాద్, షేక్ మీరావలి, కొమ్మినేని కోటేశ్వర రావు, దాసరి లక్ష్మి దుర్గ, ముప్పవరపు భారతి, నగర పాలక సంస్థ వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

తెలుగుకు వెలుగు నింపిన సిపి బ్రౌన్

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న పెనుగొండ లక్ష్మీనారాయణ

తెలుగు భాషకు నిఘంటువు, వ్యాకరణము అందించి, తెలుగుకు వెలుగు నింపిన మహనీయులు సిపి బ్రౌన్ అని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం విజ్ఞాన్ నిరులా మహిళ కాలేజిలో జరిగిన సిపిబ్రౌన్ 227వ జయంతి సభకు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సిపి బ్రౌన్ తెలుగు భాషను అధ్యయనం చేసి ప్రాచీన గ్రంథాలను వెలుగులోకి తెచ్చారన్నారు. 1821లోని కడపలో రెండు పాఠశాలను స్థాపించి సామాన్యులకు విద్యను అందించారన్నారు. పదవీ విరమణ తర్వాత కూడా లండన్‌లో తెలుగు భాషా బోధనలను కొనసాగించారని చెప్పారు. ప్రొఫెసర్ జి.కృపాచారి మాట్లాడుతూ వందలాది తాళపత్రాలకు రాత ప్రతులు సిద్ధం చేయించి, వాటిని ముద్రించి భవిష్యత్ తరాలకు అందించారని, 22 ఏళ్ల ప్రాయంలోనే కడప కలెక్టర్‌కు అసిస్టెంట్‌గా పనిచేస్తూ తెలుగు భాషలో లోటుపాటులను అర్థం చేసుకొని 49 మంది లేఖకుల సహకారంతో 23 మంది తెలుగు పండితుల కషితో తెలుగు సాహిత్యాన్ని భద్రపరిచారన్నారు. లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ సిపి బ్రౌన్ జీవితాంతం పేద విద్యార్థుల కోసం, అతి పేదల అభ్యున్నతి కోసం వినియోగించినారని అన్నారు. కార్యక్ర మంలో జాషువా కల్చరల్ సెంటర్ వ్యవస్థాపకులు ప్రజాగాయకుడు పి.వి.రమణ, కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాధిక, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి ప్రసంగించారు.

కెఎల్‌పి స్కూల్లో సైన్స్ ఎక్స్‌పో

ప్రజాశక్తి-గుంటూరు

రూపొందించిన ప్రాజెక్టులతో విద్యార్థులు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి స్కూల్లో సోమవారం అంతర్జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని టెక్ నోవా-2025 సైన్స్ ఎక్స్‌పోను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సెక్రెటరీ మాట్లాడుతూ యునెస్కో నవంబర్ 10న అంతర్జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని, ఈ ఏడాది 'వరల్డ్ సైన్స్ డే ఫర్ పీస్ అండ్ డెవలప్‌మెంట్-ట్రస్ట్, ట్రాన్స్‌ఫర్మేషన్ అండ్ టూమారో ద సైన్స్ వుయ్‌నీడ్ ఫర్ 2050' అనే థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రిన్సిపాల్ జి.రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించటం, పరిశోధన, పరిష్కారం అనే శాస్త్రీయ దృక్పదాన్ని అలవర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ బి.శైలజ ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వంద ప్రాజెక్టులను ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు.

ప్రజల సంతృప్త స్థాయి మెరుగుపడాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-గుంటూరు

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

జిల్లాలో ప్రజల నుంచి వివిధ శాఖలకు అందించిన ఫిర్యాదులను దరఖాస్తుదారుల సంతృప్తి స్థాయిని మెరుగుపరిచేలా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్‌కే. ఖాజా వలి, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మి కుమారి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి 261 అర్జీలు ప్రజలు అందించగా, వీటిని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రెండవ ఎఎన్‌ఎంలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ గవర్నమెంట్ కాంట్రాక్ట్ రెండవ ఏఎన్ఎంల యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి, గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లాకార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ రెండవ ఏఎన్ఎంల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలకు హెచ్ఆర్ పాలసీ అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ నిబంధనలు అనుకూలంగా ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయట్లేదన్నారు. ఫీల్డ్ వర్క్‌లో ఉండే ఏఎన్ ఎంలకు ఎఫ్ఆర్ఎస్ యాప్ నుండి మినహాయించాలన్నారు. ఎఫ్ఆర్ఎస్ వల్ల విధులు నిర్వహిస్తున్నా అటెండెన్స్ లేదనే పేరుతో జీతాలలో పెద్ద మొత్తంలో కోత విధిస్తున్నారని, ఇది అన్యాయమని తెలిపారు. ఫీల్డ్‌స్టాఫ్ అందర్నీ ఎఫ్ఆర్ఎస్ యాప్ నుండి మినహాయిం చాల్సి ఉందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులు అయిన వీరిని రిటైర్మెంట్ వయస్సు 60 నుండి 62 ఏళ్లకు పెంచాలలని, ఏఎన్ఎంలు అందరిలో తక్కువ వేతనంతో పని చేస్తున్న వీరికి కనీసం యూనిఫారం, యూనిఫారం అలవెన్స్ కూడా ఇవ్వట్లేదన్నారు. యూనియన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జి.సంధ్యారాణి మాట్లాడుతూ సచివాలయం హెల్త్ సెక్రటరీల ఖాళీలలో రెండవ ఏఎన్ఎంలకు ప్రాధాన్యత ఇచ్చి భర్తీ చేయాలని కోరారు. రెండవ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కారం చేయకపోతే డిసెంబర్లో చలో విజయవాడ చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు లింగమ్మ, జిల్లా నాయకులు కె.పరిమళ, బి.సుజాత, వై.రోజారాణి, జి.చిన్నకోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

లాం పంచాయతీలో అవకతవకలపై ఫిర్యాదు

తాడికొండ మండలం, లాం గ్రామ పంచాయతీకి సంబంధించిన 2021-22 సంవత్సరం నుండి 2025 నవంబర్ 9 వరకూ జరిగిన ఖర్చులపై సమగ్ర విచారణ జరిపించాలని షేక్.నసిబ్‌మియా ఫిర్యాదు చేశారు. ప్రజారోగ్య సామాన్లు, పి.డబ్ల్యూఎస్ సామాన్లు, విద్యుత్ సామన్ల కొనుగోలు, పెట్రోలు, డీజిల్ ఖర్చులు, అదే విదంగా 14వ, 15వ ఆర్థిక సంఘం నిధులు సాధారణ నిధులతో చేసిన సిసి రోడ్డు, కల్వర్టులు, సిసి డ్రైన్‌లు, గ్రావెల్ రోడ్లకు సంబంధించిన పనులు చేయకుండానే తీర్మానం మార్చి రాసి, రెండుసార్లు ఎంబుక్‌లు చేసుకొని భారీగా కోట్ల రూపాయాలు అక్రమాలు చేశారని తెలిపారు. పిడబ్ల్యూఎస్ స్కీమ్ తాలూక ఫిల్టర్ ట్యాంకులు రెండు పెట్టి, అవి అమలు చేయకుండానే మళ్లీ రీప్లేస్ అంటూ వాటిని మార్చినట్లు బిల్లులు పెట్టుకొని దండుకున్నా రన్నారు. ప్రైవేటు వ్యక్తి పి.మణికుమార్ ఎప్పుడూ పంచాయతీ ఆఫీసులోనే ఉంటూ రికార్డు రూం తాళాలు తన వద్దనే ఉంచుకుంటా డన్నారు. సెక్రెటరీ కూడా అతను తాళాలు ఇస్తేనే రికార్డు రూం ఓపెన్ చేయాల్సి ఉంటుం దన్నారు. కావున పంచాయతీలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని, ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

అర్జీల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి-గుంటూరు

గ్రీవెన్స్‌లో అర్జీ అందచేసిన సిపిఎం నాయకులు, బాధితులు

ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజలు అందించే ఫిర్యాదులు, అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు.ప్రజల నుండి వివిధ విభాగాలకు చెందిన 26 అర్జీలను స్వీకరించారు. తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ఫోన్‌లో 24 ఫిర్యాదులు స్వీకరించారు. ఆయా అర్జీలను సంబంధించిన విభాగాధి పతులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఉపా సెల్ పిఓ సింహాచలం, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

ఇళ్లు కోల్పోయిన పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్ 3లో ఇళ్ళు కోల్పోయిన వారికి అధికారులు, ప్రజాప్రతినిధులు ఇళ్ళు నిర్మించి ఇస్తామన్న హామీ అమలు చేయాలని సిపియం పార్టీ నగర కార్యదర్శి వర్గసభ్యులు బి.ముత్యాలరావు డిమాండ్ చేశారు. ఇళ్లు కోల్పోయిన బాధితులు, సిపిఎం నాయకులు సోమవారం గ్రీవెన్స్‌లో నగర కమిషనర్‌కు అర్జీ అందచేశారు. ఈ సందర్భంగా ముత్యాలరావు మాట్లాడుతూ ఇన్నర్ రింగురోడ్డు ఫేజ్ 3 విస్తరణలో భాగంగా అడ్డుగా ఉన్న ఇళ్లను తొలగించారని, ఆసమయంలో ఎమ్మెల్యే రామాంజనేయులు, ఇతర ప్రభుత్వ అధికారులు ఇళ్ళు కోల్పోతున్న వారికి ప్రభుత్వం 3 నెలలలోపు పేరేచర్ల పియంఎవై - ఎన్‌టిఆర్ నగర్స్‌లో ఇంటిని నిర్మించి ఇస్తామని, ఆ 3 నెలల అద్దె కూడా ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పి, రూ.10వేలు చేతుల్లో పెట్టారన్నారు. పేరేచర్ల లేఅవుట్‌కు ప్రజలను బస్సులలో తరలించి, స్థలాలు చూపించారని, కానీ 5 నెలలు అవుతునా ఇంత వరకూ ఎలాంటి స్థలాలు ఇవ్వలేదని, నిర్మాణాలు కూడా ప్రారంభించలేదన్నారు. అద్దె ఇళ్లలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కావున బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం పట్టణాలలో 2 సెంట్లు, గ్రామాలలో 3 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా నగర కమిషనర్ స్పందిస్తూ గహ నిర్మాణ సంస్థ వారితో మాట్లాడి ఇళ్ళు కట్టించి ఇచ్చే దానికి కషి చేస్తామన్నారు.కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు షేక్ ఖాశిం షహీద్, ఆది నికల్సన్, బాధితులు జి.లక్ష్మమ్మ, జి.సామ్రాజ్యం, ఎం.స్వాతి, పి.కాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌విఆర్ జెసి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

ఎంపికైన విద్యార్థులతో సెక్రటరీ, ప్రిన్సిపాల్

ప్రముఖ ఆటోమొబైల్ విడిభాగాల తయారీ సంస్థ డెల్ఫీ టివిఎస్ కంపెనీ ఇటీవల తమ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో 114 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని తెలిపారు. ఆకర్షణీయమైన ప్యాకేజితోపాటు, ఇంటర్న్‌షిప్ సమయంలో నెలకు రూ.18వేలు స్టైఫండ్ కూడా కంపెనీ అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయా విద్యార్థులను కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, సిబ్బంది అభినందించారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేందుకు కళాశాల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, ప్లేస్‌మెంట్ అధికారులు సిహెచ్.శ్రీనివాసరావు, డాక్టర్ కె.సురేష్‌బాబు పాల్గొన్నారు.